
ఆంధ్రజ్యోతి



ANDHRAJYOTHY
ఖమ్మం
KHAMMAM
బుధవారం, 5 ఫిబ్రవరి 2025

పౌల్ట్రీ.. పట్టీ...



వైరస్ కాటు

కుప్పలు కుప్పలుగా బాయిలర్ కోళ్ల మృత్యువాత

- సత్తుపల్లి ప్రాంతంలో రెండు నెలల వ్యవధిలోనే లక్ష కోళ్లు మృతి
- అంతుబట్టని వైరస్‌తో పౌల్ట్రీ పరిశ్రమ అతలాకుతలం
- రూ.లక్షల్లో నష్టపోతున్న యజమానులు
- పరీక్ష కోసం ల్యాబ్‌కు శాంపిల్స్ పంపిన అధికారులు

సత్తుపల్లి, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): వైరస్ దెబ్బకు బాయిలర్ కోళ్లు కుప్పలు కుప్పలుగా మృత్యువాత పడుతున్నాయి. చూస్తుండగానే కోళ్లు చనిపోతుండటంతో పౌల్ట్రీ పరిశ్రమను నమ్ముకున్న రైతులు బేజారెత్తుతున్నారు. లక్షల్లో నష్టం వాటిల్లుతుండటంతో దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. గతకొన్ని రోజులుగా ఖమ్మం జిల్లాలో కోళ్ల ఫారాల యజమానులు భారీస్థాయిలో నష్టాలు చవిచూస్తున్నారు. అంతుపట్టని వైరస్‌తో ఫారాల్లో భారీ సంఖ్యలో కోళ్ల చనిపోతున్నాయి. ముఖ్యంగా సత్తుపల్లి నియోజకవర్గంలో గత డిసెంబరు నుంచి ఇప్పటివరకు లక్షకు పైగా కోళ్లు చనిపోయినట్లు కోళ్ల ఫారాల యజమానులు చెబుతున్నారు. దీంతో కోళ్ల ఫారాల షెడ్లు మొత్తం ఖాళీ అవుతున్నాయి. మిగిలిన ఫారాల్లో కోళ్ల పరిస్థితిపై ఆందోళన వ్యక్తమవుతోంది. కొవిడ్ సమయంలో భారీగా నష్టపోయామని.. మళ్లీ ప్రస్తుతం అప్పటి పరిస్థితులు ఎదుర్కొంటున్నామని రైతులు చెబుతున్నారు. పెనుబల్లి మండలం లింగగూడెం గ్రామంలో మంగళవారం కూడా ఏటుకూరు వెంకట అప్పారావు అనే రైతుకు చెందిన కోళ్లఫామ్‌లో 200 కోళ్లు మృతిచెందాయి.

ఒక్క రోజులో కుప్పలుగా...

కోళ్ల ఫారాల్లో వైరస్ బారిన పడిన కోళ్లు కుప్పలు కుప్పలుగా చనిపోతున్నాయి. ఉదయం సమయంలో ఒక కోడికి వైరస్ సోకి చనిపోతే సాయంత్రానికి అదే షెడ్డులో ఉన్న కోళ్లు వేల సంఖ్యలో చనిపోతున్నాయి. అంతుపట్టని వైరస్ కారణంగా పెద్ద సంఖ్యలో కోళ్లు చనిపోతున్నాయి. నాటు, బాయిలర్ కోళ్లు వైరస్ బారిన పడుతున్నాయి. ప్రముఖ హ్యాచరీస్‌లకు చెందిన కోడి పిల్లలను కోళ్ల ఫారాల యజమానులు పెంచి నిర్ణీత బరువు పెరగ్గానే సదరు కంపెనీలకు తిరిగి కిలోల లెక్కన అప్పగిస్తారు. సాధారణంగా 35 నుంచి 40 రోజులకు ఒక్కో బ్యాచ్ పెంచుతారు. శీతాకాలంలో మాత్రం 30 రోజుల వ్యవధిలోనే ఒక బ్యాచ్ కోళ్లు తయారవుతాయని యజమానులు చెబుతున్నారు. ఈ రకంగా నవంబర్, డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి మాసాల్లో కోళ్లు తక్కువ సమయంలో నిర్ణీత బరువు పెరుగుతాయి. లాభాలు రావాల్సిన ఈ తరుణంలో పెద్ద మొత్తంలో నష్టాలు చవిచూస్తున్నారు.

రూ.లక్షల్లో నష్టం

సత్తుపల్లి నియోజకవర్గంలోని సత్తుపల్లి మండలంలో అధిక సంఖ్యలో కోళ్ల ఫారాలున్నాయి. వేంసూరు, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ మండలాల్లో కూడా భారీగా కోళ్ల ఫారాలు ఉన్నాయి. కనీస స్థాయిలో అయిదు వేల కోళ్ల బ్యాచ్ షెడ్డు నుంచి గరిష్ఠంగా 40వేల బ్యాచ్ వరకూ షెడ్లు ఉన్నాయి. కొన్ని ఏసీ షెడ్లు కూడా ఉన్నాయి. గత నెల రోజులుగా నియోజకవర్గంలో లక్ష కోళ్లకుపైగా వైరస్ బారినపడి చనిపోయినట్లు రైతులు చెబుతున్నారు. 40 వేల బ్యాచ్ కోళ్లు చనిపోతే ఒక్కో రైతుకు సగటున రూ.7లక్షల వరకు నష్టం వస్తుందని రైతులు చెబుతున్నారు. వైరస్ కారణంగా ఏదైనా షెడ్డులో కోళ్లు మొత్తం చనిపోతే కనీసం మూడు నెలలు ఆ షెడ్డులో మరొక బ్యాచ్ పిల్లలు వేసే అవకాశం ఉండదు. సత్తుపల్లి మండలంలో (మిగతా 6వ పేజీలో)

కొద్దిరోజుల్లోనే మృతిచెందాయి..

దూదిపాళ్ల సురేష్, రైతు, కారాయిగూడెం



గత నెల నాలుగో తేదీ నుంచి వైరస్‌తో కోళ్లు మృతిచెందడం మొదలైంది. ఇప్పటి వరకు కల్లూరు మండలంలో సుమారు లక్ష కోళ్లు మృతిచెందాయి. ఫారాలను శుభ్రం చేసేందుకు రూ.15వేల నుంచి రూ.20వేల వరకు ఖర్చవుతోంది.

రూ.2లక్షలు నష్టపోయా...

పొట్లపల్లి కృష్ణ, కౌలు రైతు, పెనుబల్లి



ఫారాల్లో కోళ్లను పెంచటం వల్ల ఎంతోకొంత లాభం వస్తుందని ఆశించి లింగగూడెంలో కోళ్ల ఫారాన్ని లీజుకు తీసుకొని పిల్లలను 35 రోజుల వరకు పెంచాను. మరో వారంరోజుల్లో అమ్మకానికి వస్తాయనుకున్న తరుణంలో పదివేల కోళ్ల మృత్యువాతపడ్డాయి. వీటిని సాకేందుకు కూలీలతోపాటు దంపతులిద్దరం శ్రమించాం. లాభం రాలేదు కానీ రూ.రెండులక్షల వరకు నష్టం వచ్చింది. మృతిచెందిన కోళ్లను ట్రాక్టర్లలో తరలించి జేసీబీ ద్వారా పూడ్చిపెట్టాం.


మూతపడుతున్న కోళ్లఫారాలు

పెనుబల్లి, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): ఫారాల్లో కోళ్లను పెంచేందుకు కొన్ని కంపెనీలు పెట్టుబడులు పెడుతుండటంతో కొందరు రైతులు స్వయంగానూ, మరికొందరు షెడ్లను లీజుకు తీసుకొని కోళ్ల పెంపకం చేస్తున్నారు. 42 రోజుల్లోనే అమ్మకానికి వస్తుండటంతో లాభాలపై ఆశతో రైతులు పౌల్ట్రీ వైపు మొగ్గు చూపుతున్నారు. కల్లూరు మండలంలోని పలు గ్రామాల్లోని 15 ఫారాల్లో మూడు లక్షల కోళ్లను పెంచుతుండగా.. వాటిలో లక్ష కోళ్ల వరకు మృత్యువాతపడ్డాయి. దీంతో లక్షలాది రూపాయల నష్టం జరిగిందని రైతులు వాపోతున్నారు. పెనుబల్లి మండల పరిధిలోని టేకులపల్లి, లంకపల్లి, కారాయిగూడెం, బయ్యన్నగూడెం, కొత్త కారాయిగూడెం, లింగగూడెం, తాళ్లపెంట, మండాలపాడు తదితర గ్రామాల్లో కోళ్లను పెద్దసంఖ్యలో పెంచుతున్నారు. వీటికి కంపెనీల పెట్టుబడితోపాటు స్వయంగా కోళ్లఫారాల్లో కష్టించి పనిచేసి ఎంతోకొంత లాభాన్ని పొందుతున్నారు. కానీ వైరస్ సోకడంతో సుమారు లక్ష కోళ్లు మృత్యువాతపడ్డాయి. వైరస్ దెబ్బకు కోళ్లు మృతిచెందుతుండటంతో పలుచోట్ల ఫారాలను మూసివేస్తున్నారు. తమ ఉపాధికి విఘాతం ఏర్పడిందని పౌల్ట్రీ రైతులు వాపోతున్నారు.



కొత్త కారాయిగూడెంలో ఖాళీ అయిన షెడ్

ఇంటర్వ్యూ



రూ.200 కోట్లతో గిడ్డంగుల నిర్మాణం

- ప్రతి నియోజకవర్గంలో ఒక్కొక్కటి ఉండేలా కార్యాచరణ
- పాలేరు, మధిర, వైరా నియోజకవర్గాల్లో కొత్తగా నిర్మాణం
- కొత్త గోదాములకు సోలార్ రూఫ్‌టాప్
- కూరగాయల నిల్వకు పట్టణాల్లో మినీ గోదాములు
- రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

ఖమ్మం, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): రైతులు, ప్రజల అవసరాల కోసం రాష్ట్రంలో, జిల్లాలో గోదాముల నిర్మాణానికి కృషి చేస్తున్నట్టు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఇందుకోసం జిల్లాకు చెందిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సహకారం తీసుకుంటునట్టు తెలిపారు.

ప్రశ్న: రాష్ట్రంలో గిడ్డంగుల పరిస్థితి ఎలా ఉంది?

జవాబు: రాష్ట్రంలో ఏడాదికేడాది వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతున్నాయి. వరి, మిర్చి వంటి పంటలు పెరుగుతుండటంతో గోదాముల అవసరం అధికం అవుతోంది. రాష్ట్రస్థాయిలో 60 నుంచి 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతోంది. ఆ అవసరాలకు అనుగుణంగా గోదాములు లేవు. అందువల్లే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో గోదాముల నిర్మాణం చేపట్టేలా కార్యాచరణ తీసుకుంది.

ప్ర: ఇప్పటి వరకు ఈ సంస్థకు ఎన్ని చోట్ల గోదాములున్నాయి?

జ: రాష్ట్రంలో 55 చోట్ల గోదాములు ఉండగా 7 లక్షల టన్నులకు మాత్రమే కెపాసిటీ ఉంది. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో సన్నబియ్యం పంచబోతోంది. వీటికి గోదాములు తక్షణ అవసరంగా సుమారు రూ.200కోట్లతో 25చోట్ల కొత్త గోదాములు ఏర్పాటు చేస్తున్నాం. మరో 60 నియోజకవర్గాల్లో ● ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం.

ప్ర: ఖమ్మం జిల్లాలో కొత్తగా ప్రతిపాదనలున్నాయా..?

జ: కొత్తగా పాలేరు నియోజకవర్గంలోని ఎం.వెంకటాయపాలెంలో ఏసీ మిర్చి గోదాం, మధిర నియోజకవర్గంలో ముదిగొండ, వైరా నియోజకవర్గంలో కారేపల్లిలో గోదాములను ఒక్కోటి రూ.10కోట్ల వ్యయంతో నిర్మించబోతున్నాం.

ప్ర: గోదాముల ద్వారా రైతులకు జరిగే ప్రయోజనం ఏంటి?

జ: గోదాముల ఏర్పాటు ద్వారా రైతులు 35 శాతం తమ పంటలను నిల్వ ఉంచుకోవచ్చు. ధర పెరిగినప్పుడు అమ్ముకోవచ్చు. రైతుల కోసమే మొదటి ప్రాధాన్యం ఇస్తున్నాం. అలాగే గోదాములకు (మిగతా 6వ పేజీలో)

మధిరలో శ్మశానవాటిక కబ్జాదారులపై చర్యలేవీ?

- నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్టు గుర్తింపు
- కొరడా ఝుళిపించడంలో అధికారుల మీనమేషాలు 6



మట్టూరి భద్రయ్య, సీతారత్నం దంపతులు (ఫైల్)

భర్త మృతితో మనోవేదన..

- మూడు రోజుల వ్యవధిలోనే గుండెపోటుతో భార్య మృతి
- 25 ఏళ్లపాటు సర్పంచులుగా సేవలు
- సీపీఎంతో సుదీర్ఘకాల అనుబంధం
- కల్లూరు మండలం లింగాలలో విషాదం

కల్లూరు, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): వాళ్లిద్దరూ అన్యోన్యతకు మారుపేరు. ఆదర్శ దంపతులుగా జీవనం సాగించారు. ప్రజాసేవలో తరించారు. చివరకు మరణంలోనూ బంధాన్ని వీడకుండా మూడు రోజుల వ్యవధిలోనే ఇద్దరూ దివంగతులయ్యారు. ఖమ్మం జిల్లా కల్లూరు మండలం లింగాల గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు మట్టూరి భద్రయ్య (94), సీతారత్నం(82) దంపతులు కన్నుమూశారు. వృద్ధాప్య సంబంధ అనారోగ్యంతో ఈ నెల 1న భద్రయ్య మృతిచెందగా, (మిగతా 6వ పేజీలో)



మహిళా ప్రాంగణం విద్యార్థినులకు ప్రశంస

ఎంపీహెచ్‌డబ్ల్యూ ఫలితాలలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించిన ఖమ్మం మహిళా ప్రాంగణం విద్యార్థినులను కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అభినందించారు. కలెక్టరేట్‌లో మంగళవారం తనను కలిసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ రంగంతో పాటు ఇతర ఉద్యోగ అవకాశాలను సైతం అందిపుచ్చుకోవాలని కలెక్టర్ సూచించారు.

-ఆంధ్రజ్యోతి, ఖమ్మం కలెక్టరేట్



ర్యాష్ డ్రైవింగ్‌పై కొరడా

ఖమ్మం నగరంలో ద్విచక్ర వాహనాలపై ఓవర్ స్పీడుతో వెళుతున్న వారికి పోలీసులు చెక్ పెట్టారు. వారి వాహనాలు స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేశారు. ఎవరైనా రాత్రి పది గంటల తర్వాత అనవసరంగా రోడ్లపైకి వచ్చి ఇష్టం వచ్చినట్టు బైక్‌లపై తిరుగుతూ ఇబ్బంది పెడితే వారిపై కేసులు నమోదు చేస్తామని, సిటీ పోలీసు యాక్టు అమలు చేసి కోర్టులో హాజరు పరుస్తామని వన్‌టౌన్ సీఐ ఉదయ్‌కుమార్, టుటౌన్ సీఐ బాలకృష్ణ తెలిపారు. నగరంలోని పలు ప్రాంతాల్లో కొంతమంది ద్విచక్ర వాహనాలపై విపరీతమైన శబ్దాలు చేస్తూ శాంతిభద్రతలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని, ఇకనైనా వారి పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు.

-ఆంధ్రజ్యోతి, ఖమ్మం క్రైం

రాయనపేటలో విషాదం

నేడు సినీ నిర్మాత కేపీ చౌదరి అంత్యక్రియలు



బోనకల్, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): గోవాలో ఆత్మహత్యకు పాల్పడిన ఖమ్మం జిల్లా బోనకల్ మండలం రాయనపేటకు చెందిన సినీ నిర్మాత బోడేపూడి కృష్ణప్రసాద్ చౌదరి అంత్యక్రియలు బుధవారం నిర్వహించనున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. కేపీ చౌదరి తల్లిదండ్రులు వృత్తిరీత్యా పాల్వంచలో (మిగతా 6వ పేజీలో)



అయ్యో...

వాళ్లు.. తమ ప్రాణాలు పణంగా పెట్టి, నల్ల బంగారాన్ని వెలికి తీసి సింగరేణికి సిరులు కురిపించిన చీకటి సూర్యులు. వేలాది అడుగుల లోతు భూమి పొరల్లోకి వెళ్లి రక్తాన్ని స్వేదంగా చిందించిన త్యాగధనులు. సింగరేణి పురోభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన కార్మికులు.. రిటైరైన తర్వాత ఎవరికీ పట్టని అనాథలుగా మిగిలిపోతున్నారు. అరకొర పింఛన్లు పొందుతూ జీవితాలు దుర్భరంగా గడుపుతున్నారు. కనీసం తెల్లరేషన్ కార్డులకు సైతం నోచుకోక జీవిత చరమాంకంలో నానా ఇబ్బందులు పడుతున్నారు.

చీకటి సూర్యులు!

- రిటైరైన తర్వాత దుర్భరంగా గని కార్మికుల జీవితాలు
- చాలీచాలని పింఛన్ డబ్బులతో భారంగా శేష జీవితం
- తెల్ల రేషన్ కార్డులు లేక అందని ఉచిత వైద్యం
- తక్కువ వార్షిక ఆదాయం వున్నా.. దక్కని కార్డులు
- సింగరేణి పెన్షనర్లు అనే కారణంతో మంజూరు చేయని అధికారులు

ఇల్లెందు, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం నిర్దేశించిన వార్షిక ఆదాయానికి లోబడి పింఛన్ పొందుతున్నప్పటికీ తమను తెల్లరేషన్ కార్డుకు అర్హులుగా ప్రకటించడం లేదంటూ రిటైర్డు కార్మికులు వాపోతున్నారు. కోల్ బెల్ట్ ప్రాంతాల్లో రూ.వెయ్యి నుంచి 16 వేల వరకు నెలవారీ పింఛన్లు పొందుతున్న వారు వేలాది మంది ఉన్నారు. తెల్లరేషన్ కార్డు పొందటానికి పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షలు, గ్రామీణ ప్రాంతాల్లో రూ.ఒకటిన్నర లక్షలు వార్షిక ఆదాయంగా నిర్దేశించారు. అయితే అంతకులోపు ఉన్న వారికి సైతం తెల్లరేషన్ కార్డులు మంజూరు చేయడం లేదని కార్మికులు తల్లడిల్లుతున్నారు. వృద్ధాప్యంలో కార్మిక దంపతులు (మిగతా 6వ పేజీలో)


ఏకగ్రీవం కానున్న నూతన కార్యవర్గ సభ్యులు

కమ్మ మహాజన సంఘం
ఎన్నికలు ఏకగ్రీవం?

- ఒక్కో పదవికి ఒక నామినేషన్ మాత్రమే దాఖలు
- అధ్యక్షుడిగా కొల్లు రఘు ఎన్నిక లాంఛనమే..

ఖమ్మం ఖానాపురం హవేలి, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): కమ్మ మహాజన సంఘం ఎన్నికలు ఏకగ్రీవం కానున్నాయి. మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగగా, మొత్తం 12 పదవులకుగాను ఒక్కో పదవికి ఒక్కో నామినేషన్ దాఖలైంది. వీటిని ఎన్నికలు అధికారులు పరిశీలించి గురువారం నామినేషన్ల ఉపసంహరణ అనంతరం ఎన్నికైన వారి వివరాలను ప్రకటించనున్నారు. అధ్యక్షుడిగా కొల్లు రఘు సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్‌గా కర్నాటి రమాదేవి, ప్రధాన కార్యదర్శిగా చావా రాము, జాయింట్ సెక్రటరీగా వజ్జా శ్రీనివాసరావు, కోశాధికారిగా తుళ్లూరి నిర్మల, ఈసీ మెంబర్లుగా తుమ్మలపల్లి నాగేశ్వరరావు, మోత్కూరి సత్యం, మేదరమట్ల స్వరూపరాణి, నంబూరి ప్రసాద్, పోతినేని భూమేశ్వర్, కోలేటి నవీన్, కో ఆప్షన్ మెంబర్స్‌గా తాళ్లూరి మురళీకృష్ణ, బండి రవికుమార్ తమ నామినేషన్లను ఎన్నికల అధికారికి అందించారు. కాగా కమ్మ మహాజన సంఘం కో ఆర్డినేషన్ కమిటీ సహకారంతోనే ఎన్నికలు ఏకగ్రీవమైనట్టు చెబుతున్నారు. ఎన్నికల అధికారులుగా ప్రముఖ న్యాయవాది నల్లమల్ల నవీన్, సహాయ ఎన్నికల అధికారిగా మాజీ తహసీల్దార్ ఎం.సుబ్బయ్య వ్యవహరిస్తున్నారు.

బాలభారతి విద్యార్థిని
అభినందించిన ప్రధాని మోదీ


అజయ్‌కుమార్

తల్లాడ, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): తల్లాడ బాలభారతిలో పదోతరగతి చదువుతున్న విద్యార్థి తోట అజయ్‌కుమార్‌ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ అభినందించారు.అజయ్‌కుమార్ వికసిత్ భారత్ లక్ష్యంతో గుజరాత్‌లోని వాజ్‌నగరంలో నిర్వహించిన ప్రేరణ కార్యక్రమంలో పాల్గొని ప్రతిభను కనబర్చినందుకు అభినందిస్తూ మంగళవారం ప్రధాని మోదీ పంపిన లేఖ అందింది. వికసిత్ భారత్‌ను నిర్మించే మిషన్‌లో టార్చ్‌బేరర్‌గా మారడానికి మొదటి అడుగు వేశారని, మీ ప్రేరణ తత్వాన్ని సంఘంలోకి తీసుకువెళ్తారని, మీ చుట్టూ ఉన్నవారిని పెద్ద కల కనేలా ప్రేరేపిస్తారని విశ్వసిస్తున్నట్టు మోదీ లేఖలో పేర్కొన్నారు. రాబోయే పరీక్షల్లో మంచి ప్రతిభను చూపాలని ఆకాంక్షించారు. గౌరవాన్ని అందుకున్న అజయ్‌కుమార్‌ను కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, ప్రిన్సిపల్ తాళ్లూరి రామారావు, ఏవో యాచమనేని శశాంక్ అభినందించారు.

15న కొత్తగూడెంలో సైన్స్ ఎక్స్‌పో
జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వరచారి

కొత్తగూడెం, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 15న కొత్తగూడెం సింగరేణి ఉన్నత పాఠశాలలో తొలిఅడుగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సైన్స్ ఎక్స్‌పో నిర్వహించనున్నట్టు డీఈవో వెంకటేశ్వరచారి, జిల్లా సైన్స్ అధికారి ఎస్.చలపతిరాజు మంగళవారం తెలిపారు. ఈ ఏడాది సైన్స్ ఎక్స్‌పోలో నాలుగు ప్రధాన అంశాలపై ఎగ్జిబిషన్ ఉంటుందన్నారు. వ్యవసాయం, ఆరోగ్యం, ఆహారం, ట్రాన్స్‌పోర్టు అండ్ కమ్యూనికేషన్, ఎన్విరాన్‌మెంట్ అండ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, సైన్స్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ అనే ప్రధాన అంశాలపై మాత్రమే ఎగ్జిబిట్స్‌ను రూపొందించుకుని ప్రదర్శించాల్సి ఉంటుంది. ఈ పోటీల్లో ఆరు నుంచి 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే అర్హులన్నారు. ప్రతి పాఠశాల నుంచి తప్పనిసరిగా కనీసం నాలుగు ఎగ్జిబిట్స్ ప్రదర్శించాల్సి ఉంటుందన్నారు. ఎక్స్‌పోకు హాజరయ్యే విద్యార్థులకు ఉచిత భోజన సౌకర్యం కల్పిస్తున్నారని, విజేతలకు నగదు బహుమతి, జ్ఞాపిక, ధ్రువీకరణ పత్రం అందజేస్తామన్నారు.

నాటక రంగానికి భద్రాద్రి వెన్నుదన్ను

- తాళ్లూరి ట్రస్టు చైర్మన్ పంచాక్షరయ్య
- అంతర్ రాష్ట్ర నాటకోత్సవాలు ప్రారంభం

భద్రాచలం, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): దశాబ్దాల కాలంగా నాటక రంగాన్ని ప్రోత్సహిస్తున్నది భద్రాద్రేనని తాళ్లూరి ట్రస్టు చైర్మన్, భద్రాద్రి కళాభారతి గౌరవ అధ్యక్షుడు తాళ్లూరి పంచాక్షరయ్య అన్నారు. భద్రాచలంలోని జూనియర్ కళాశాల క్రీడామైదానంలో మంగళవారం ప్రారంభమైన 23వ అంతర్ రాష్ట్ర స్థాయి నాటకోత్సవ సంబరాలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో అంతరించిపోతున్న నాటక రంగానికి జీవం పోస్తూ నాటక రంగానికి కొత్త రూపం ఇస్తుంది భద్రాద్రి కళాభారతి అని ఆయన కొనియాడారు. భద్రాచలంలో ప్రతీ ఏటా నాటక రంగ పోటీలు నిర్వహిస్తూ నాటక రంగానికి సేవలందిస్తున్న నిర్వాహకులను ఆయన అభినందించారు. అలాగే నాటక, సినీ రంగంలో విశిష్ట సేవలందించిన వారిని నాటకోత్సవాల సమయంలో ఘనంగా సన్మానించడం విశేషమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ తిప్పన సిద్దులు, ఆర్డీసీ డీఎం


మాట్లాడుతున్న తాళ్లూరి పంచాక్షరయ్య

తిరుపతి, దాతలు శివశంకర్‌నాయుడు, హరిశ్చందనాయక్, తాళ్లపూడి రాము, వల్లూరి వంశీకృష్ణ, భూపతిరావు, నిర్వాహకులు అల్లం నాగేశ్వరరావు, నరసింహారావు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు

స్థానిక కళాకారులచే ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రముఖ రంగస్థల నటి, గాయని హరిశ్చంద్ర ఫేమ్ పద్యాలాపనలు చేసే మంగాదేవికి ఆత్మీయ పురస్కారాన్ని భద్రాద్రి కళాభారతి నిర్వాహకులు, పుర ప్రముఖులు అందజేశారు. ఈ సమయంలో ఆమె హరిశ్చంద్ర నాటకంలోని పద్యాలను ఆలాపన చేసి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. అలాగే రేలా రేలా ఫేమ్ ప్రముఖ జానపద గాయకుడు జానకీరావుకు ఆత్మీయ సత్కారం చేయగా జానకిరావు జానపద పాటల సందడి ఆహూతులను ఆకట్టుకుంది. అదేవిధంగా ఖమ్మం, కొత్తగూడెం జిల్లా కళాకారులచే జానపద హంగామా అలరించింది.


చిన్నారుల నృత్య ప్రదర్శన

ఆలోచింపజేసిన దేవరాగం

నాటకోత్సవాల్లో భాగంగా తొలి రోజున నిర్వహించిన దేవరాగం నాటిక ప్రేక్షకులను ఆలోచింపజేసింది. రక్త సంబంధాలు, పేగు బంధాలు, అనుబంధాలు అనే మానవ సంబంధాలు మనిషి సహజ లక్షణాలు. వీటన్నింటిని మించిన బంధం మనిషి నుంచి మరో మనిషికి జన్మనించిన కణబంధం. ఇది చాలా బలమైంది. ఇది తల్లిదండ్రులకు వారి సంతానానికి మాత్రమే పరిమితం. ఈ బంధం విచ్ఛిన్నమైతే తల్లిదండ్రులకు వృద్ధాప్యం శాపంగా మారుతుంది అనే కోణంలో ఈ నాటిక సాగింది. విడవకుండా కంటికి రెప్పలా కనిపెట్టుకొని ఉండే ఆ వృద్ధాప్యమే తల్లిదండ్రులకు మధురమైన మలి దశలో బాల్యమవుతుందని చెప్పడమే ఈ దేవరాగం నాటిక సారాంశం.

శ్మశానవాటిక కబ్జాదారులపై చర్యలేవీ?

- నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్టు గుర్తింపు
- కొరడా ఝుళిపించడంలో అధికారుల మీనమేషాలు

మధిర టౌన్, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): మధిరలో హిందూ శ్మశానవాటిక స్థలం అక్రమ రిజిస్ట్రేషన్ వ్యవహారం వెలుగులోకి వచ్చి నెల రోజులైనా అక్రమార్కులపై చర్యలు కానరావడం లేదు. ఇక్కడ హిందూ శ్మశానవాటికకు సర్వే నెంబరు 424లో 10.04 ఎకరాల స్థలం ఉంది. ఇది అనేక ఏళ్లుగా ఆక్రమణకు గురవుతూ కుచించుకుపోయింది. ఈ సర్వే నెంబరుకు ఆనుకుని ఉన్న సర్వే నెం.423లో 400 గజాల స్థలం ఉన్న యజమాని శ్మశానానికి చెందిన కొంతభాగాన్ని కలుపుకొని తన వారసులకు మొత్తం 2,783 చదరపు గజాలను గత సెప్టెంబరులో గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేశాడు. ఈ బాగోతాన్ని ఆంధ్రజ్యోతి నెల క్రితం వెలుగులోకి తెచ్చింది. దీనిపై స్పందించిన ఉప ముఖ్యమంత్రి భట్టి శ్మశానవాటిక మొత్తం స్థలాన్ని సర్వే చేయవలసిందిగా ఆదేశించారు. దీంతో సర్వే అధికారులు 20 రోజుల క్రితం సమగ్ర సర్వే చేయగా, శ్మశానవాటిక స్థలంలో కొంతభాగం అక్రమ రిజిస్ట్రేషన్ జరిగినట్టు గుర్తించారు.

ఇదిలావుండగా, ఈ వ్యవహారంలో ఇంటిదొంగల పాత్ర కీలకంగా వున్నట్టు అనుమానాలు తలెత్తుతున్నాయి. రిజిస్ట్రేషన్‌కు సంబంధించి మధిర తహసీల్దార్ కార్యాలయంతో పాటు ఆర్డీవో కార్యాలయంలో కూడా ఎటువంటి 'నాలా' రికార్డులు లభ్యం కాలేదని తెలిసింది. దీంతో రిజిస్ట్రేషన్ సమయంలో సబ్ రిజిస్ట్రార్‌కు సబ్‌మిట్ చేసిన డాక్యుమెంట్లు అన్నీ అక్రమమే అని భావిస్తున్నారు. ఈ వ్యవహారంలో పెద్ద ఎత్తున డబ్బులు చేతులు మారాయని, అంతా సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ ఉద్యోగి కనుసన్నల్లోనే జరిగిందని, ఏకంగా కార్యాలయ ఉద్యోగే సాక్షి సంతకం పెట్టాడని చెబుతున్నారు.

ఈ విషయమై మధిర తహసీల్దార్ రాంబాబును వివరణ కోరగా శ్మశానవాటిక ఆక్రమణలో ఉన్న వారిని గుర్తించి నోటీసులు ఇచ్చే పనిలో ఉన్నామని తెలిపారు. ఇటీవల జరిగిన రిజిస్ట్రేషన్‌లో పేర్కొన్న ఖాతా నెంబరు, సర్వే నెంబర్‌లో రిజిస్ట్రేషన్ చేసినవారు లేరని తెలిపారు. దీనిపై ఎవరైనా ఫిర్యాదు చేస్తే తగు చర్యలకు ఆదేశిస్తామని అన్నారు. కాగా, ఆర్డీఓ నరసింహారావును వివరణ కోరగా సదరు సర్వే నెంబరు, ఖాతా నెంబర్‌తో కన్వర్షన్‌కు ఎవరూ దరఖాస్తు చేయలేదని తెలిపారు. రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారికి త్వరలోనే నోటీసులు ఇచ్చి, వారి డాక్యుమెంట్లని పరిశీలించి చర్యలు తీసుకుంటామని చెప్పారు.



డంపింగ్ యార్డ్‌ను పరిశీలించిన కమిషనర్

- ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన
- పోలీసులకు ఫిర్యాదు చేసిన కమిషనర్

ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): డంపింగ్ యార్డ్ రేకులను గుర్తు తెలియని వ్యక్తులు నాలుగు రోజుల క్రితం అపహరించడం జరిగింది. ఈ డంపింగ్ యార్డ్‌ను 2022లో సుమారు రూ.6 లక్షల నిధులతో పెద్దతండాకు సంబంధించిన తడి, పొడి చెత్తను పోసేందుకు తెల్దారుపల్లి రెవెన్యూలో డంపింగ్ యార్డ్ నిర్మించారు. అయితే గతేడాది నుంచి డంపింగ్ యార్డ్‌ను వినియోగించడం లేదు. దీంతో చుట్టు పక్కల రైతులు గడ్డి తదితర వాటికి వినియోగించుకుంటున్నారు. ఇది గమనించిన గుర్తు తెలియని వ్యక్తులు నాలుగు రోజుల క్రితం డంపింగ్ యార్డ్‌పై ఉన్న రేకులను అపహరించుకు పోయారు. ఈ విషయంపై ఆంధ్రజ్యోతిలో మంగళవారం 'డంపింగ్ యార్డ్ రేకుల అపహరణ' అనే కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి ఏదులాపురం మునిసిపల్ కమిషనర్ అహ్మద్ షఫీ ఉల్లా డంపింగ్ యార్డ్‌ను పరిశీలించారు. రేకుల అపహరణ ఏ విధంగా జరిగిందో అధికారులను అడిగి తెలుసుకున్నారు. వెంటనే డంపింగ్ యార్డ్ రేకుల అపహరణపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు కమిషనర్ అహ్మద్ షఫీ ఉల్లా తెలిపారు. వెంటనే రేకులను అపహరించిన వ్యక్తులను పట్టుకుని రికవరీ చేయిస్తామని 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు.


ముజ్జుగూడెంలో విద్యుత్ ఇంటర్‌లింకు లైన్‌ను ప్రారంభిస్తున్న ఎస్‌ఈ

అంతరాయాలు లేని
విద్యుత్ పంపిణీకి సమష్టి కృషి
టీజీఎన్పీడీసీఎల్ ఎస్‌ఈ సురేందర్

ఖమ్మం సంక్షేమ విభాగం/నేలకొండపల్లి, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి):రానున్న వేసవికాలం దృష్ట్యా డిమాండ్‌కు తగిన స్థాయిలో అంతరాయాలు లేని విద్యుత్ పంపిణీకి క్షేత్రస్థాయిలో పనిచేసే ఏఎల్‌ఎం నుంచి డీఈ స్థాయి అధికారుల వరకు సమష్టిగా పనిచేయాలని టీజీఎన్పీడీసీఎల్ ఎస్‌ఈ సురేందర్ ఆదేశించారు. మంగళవారం ఖమ్మంలో ఇంజనీరింగ్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.సమావేశంలో డీఈలు నాగేశ్వరరావు, రామారావు, రాములునాయక్, శ్రీనివాస్, బాబురావు, ఏఈలు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ఉండేందుకు నూతనంగా ముజ్జుగూడెంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ఇంటర్ లింక్ లైన్‌ను మంగళవారం ఖమ్మం విద్యుత్ ఎస్‌ఈ సురేందర్ ప్రారంభించారు. కార్యక్రమంలో డీఈ, ఏఈలు పాల్గొన్నారు.

వైరస్ కాటు..

(5వ పేజీ తరువాయి)

తుంబూరు, కిష్టాపురం, కాకర్లపల్లి, సదాశివునిపాలెం తదితర గ్రామాల్లో పెద్ద సంఖ్యలో కోళ్ల ఫారాలున్నాయి. మండలంలో కాకర్లపల్లిలో ఒక రైతుకు చెందిన కోళ్ల ఫారంలో నెల క్రితం 20 వేల కోళ్లు చనిపోయాయి. తుంబూరులో మరో రైతుకు చెందిన ఫారంలో సుమారు పదివేల కోళ్లు చనిపోయినట్లు సమాచారం. ఈ మండలంలో సుమారు అన్ని ఫారాల్లో వైరస్ కారణంగా కోళ్లు చనిపోయాయి. కల్లూరు మండలం పెద్దకోరుకొండిలో రెండు రోజుల వ్యవధిలో 3,500 కోళ్లు మృతి చెందాయి. తల్లాడ మండలం అన్నారుగూడెం, నర్సింహారావుపేట గ్రామాల్లో కోళ్ల ఫారాలు ఉండగా 2,500 కోళ్లు చనిపోయాయి. పెనుబల్లి మండలం వీఎం బంజర్, కొత్త కారాయిగూడెంలలో కూడా కోళ్లు పెద్ద సంఖ్యలో చనిపోయాయి. మిగిలిన కోళ్లను సంబంధిత కంపెనీ తీసుకెళ్లినట్లు తెలిసింది. భద్రాద్రి జిల్లాలోనూ పరిస్థితి ఇదే తీరున ఉందని రైతులు చెబుతున్నారు.

ఆంధ్రా నుంచి వైరస్..

పెద్ద మొత్తంలో వైరస్‌తో కోళ్ల చనిపోవటానికి సరిహద్దున ఉన్న ఏపీ ప్రాంతాల్లోని కోళ్ల ఫారాల నుంచి వైరస్ వచ్చి ఉంటుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే వైరస్‌తో లక్షలాది కోళ్లు చనిపోతున్నాయి. 20 నుంచి 23 రోజుల పోషణ తరువాత కోళ్లు చనిపోతున్నాయని చెబుతున్నారు. వాతావరణంలో మార్పుల వల్ల చనిపోతున్నాయని కొందరు, ఆంధ్రా నుంచి వైరస్ వ్యాప్తి చెందిందని మరికొందరు భావిస్తున్నారు. కారణం తెలుసుకునేందుకు పశుసంవర్థక శాఖ సిబ్బంది శాంపిల్స్‌ను ల్యాబ్‌కు తరలించారు.

శాంపిల్స్ ల్యాబ్‌కు పంపించాం

ప్రదీప్‌కుమార్, ఏడీ, పశుసంవర్ధక శాఖ, సత్తుపల్లి

ఇటీవల కాలంలో భారీ సంఖ్యలో కోళ్లు వైరస్ బారినపడి చనిపోయాయి. దీనిపై ఖమ్మం జిల్లా పశుసంవర్థక శాఖ సంయుక్త సంచాలకుడు, స్థానిక వైద్యులు, హైదరాబాద్ నుంచి వెటర్నరీ బయాలాజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ నుంచి వచ్చిన సిబ్బంది కోళ్ల ఫారాల్లో చనిపోయిన కోళ్ల శాంపిల్స్ సేకరించి ల్యాబ్‌కు తరలించారు. ఇది ఏ రకమైన వైరస్ అనేది త్వరలో నిర్ధారణ అవుతుంది. కోళ్లకు వచ్చే వ్యాధుల నివారణకు ఎప్పటికప్పుడు రైతులకు సూచనలు, సలహాలు ఇస్తున్నాం. అవసరమైన వైద్య సహకారం అందిస్తున్నాం.

రూ.200 కోట్లతో గిడ్డంగుల నిర్మాణం

(5వ పేజీ తరువాయి)

సోలార్ రూఫ్‌ల సదుపాయం ఏర్పాటు చేయబోతున్నాం. కొత్తగా నిర్మించే గోదాములకు సోలార్ రూఫ్‌లు ఏర్పాటుచేసి విద్యుదుత్పత్తి చేయబోతున్నాం.

ప్ర: కూరగాయలు, పండ్లు, పూలకు సంబంధించి గోదాముల నిర్మాణం చేపడుతున్నారా?

జ: ప్రస్తుతం జిల్లా కేంద్రాల్లో ఎక్కడా ప్రతిపాదనలేదు. హైదరాబాదులో ఒక ఎకరంలో కూరగాయలు, పండ్లు, పూలు నిల్వ ఉంచేందుకు ఏసీ గోదాము నిర్మాణం చేయబోతున్నాం. దీని ఉపయోగాన్ని చూసి పట్టణాల్లో ఈ తరహా మినీ గోదాములు ఏర్పాటు చేస్తాం.

ప్ర: గోదాముల నిర్మాణానికి నిధులున్నాయా?

జ: సంస్థ వద్ద నిధులు లేవు. ప్రభుత్వ గ్యారంటీతో బ్యాంకుల నుంచి రుణాలు తీసుకోవడం జరుగుతుంది. 10ఎకరాల స్థలం ఉన్న చోట గోదాములు నిర్మిస్తున్నాం. అయితే భవిష్యత్తులో చేపట్టే గోదాములకు అధునాతన పరిజ్ఞానం వినియోగించాలన్నది లక్ష్యం. టెక్నాలజీ ద్వారా దిగుమతి, ఎగుమతులు గోదాము నుంచి జరిగేలా సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకోబోతున్నాం.

ప్ర: ఇటీవల మీరు అమెరికా వెళ్లారు. అక్కడ గోదాములను పరిశీలించారా?

జ: సొంత పనిమీద ఇటీవల అమెరికా వెళ్లినప్పుడు అక్కడి అట్లాంటాలో గిడ్డంగుల పరిస్థితి పరిశీలించా. అమెజాన్ వంటి సంస్థల గోదాములు పరిశీలించా. ప్రభుత్వ ప్రైవేటు రంగంతోపాటు రైతులు కూడా తమ ఎస్టేట్‌లో సొంతంగా గోదాములు నిర్మించారు. కార్మికులు లేకుండా పూర్తిగా సాంకేతిక పరిజ్ఞానంతోనే లోడింగ్, అన్‌లోడింగ్ జరుగుతున్నాయి. గోదాములు కూడా ర్యాక్ పద్ధతిలో తక్కువ స్థలంలో ఎక్కువ సంఖ్యలో నిల్వ వుంచే పద్ధతులున్నాయి.

విద్యుత్ వ్యవస్థ మెరుగు: ఎస్‌ఈ

ఖమ్మం సంక్షేమ విభాగం, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం నగరంలోని ఇండస్ట్రీయల్ ఏరియాలో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరగటంతో ఆ మేరకు విద్యుత్ ఉప కేంద్రాల సామర్థ్యాన్ని 5ఎంవీఏల నుంచి 8 ఎంవీఏల వరకు పెంచారు. రూ.90 లక్షల వ్యయంతో ఆధునికీకరణ పనులు చేశారు. పెరిగిన సామర్థ్యాలను మంగళవారం ఎస్‌ఈ సురేందర్ ప్రారంభించారు. డీఈలు రామారావు, భద్రు పవర్, పాల్గొన్నారు.

రఘునాథపాలెం: రఘునాథపాలెం, కామేపల్లి మండలాల్లో రూ. 20 లక్షలతో నిర్మాణం చేసిన విద్యుత్ లైన్‌లను ఎస్‌ఈ సురేందర్ ప్రారంభించారు. మూడు ప్రాంతాల్లోని విద్యుత్ ఉపకేంద్రాలను అనుసంధానం చేయటం ద్వారా ఒక ప్రాంతంలో విద్యుత్ అంతరాయం ఏర్పడితో మరో విద్యుత్ ఉపకేంద్రం నుంచి విద్యుత్ పంపిణీ జరుగుతుందన్నారు.

అయ్యో... చీకటి సూర్యులు

(5వ పేజీ తరువాయి)

కనీస వైద్యసౌకర్యాలు పొందలేక దయనీయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. వైద్యం చేయించుకోవడానికి ప్రామాణికంగా పేర్కొంటున్న తెల్ల రేషన్ కార్డులు లభించక నానా వెతలు పడుతున్నారు. రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు పెడుతూ కనిపించిన అధికారులను, ప్రజా ప్రతినిధులను, రాజకీయ నాయకులను ప్రాధేయపడుతూ వారి చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. గత దశాబ్దకాలంలో అటు బీఆర్ఎస్, ఇటు కాంగ్రెస్ ప్రభుత్వాలు దరఖాస్తులు స్వీకరించడం మినహా అర్హత ఉన్నప్పటికీ తెల్లరేషన్ కార్డులు ఇవ్వడం లేదని రిటైర్డు కార్మికులు వాపోతున్నారు.

గని కార్మికుల పింఛన్, ప్రభుత్వ పింఛన్ కాదు...

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగుల మాదిరిగా బొగ్గు గని కార్మికులకు పింఛన్ చెల్లింపుల విధానం లేదు. ప్రభుత్వ ఉద్యోగులకు ఉద్యోగ విరమణ పిదప చివరి నెలలో పొందిన వేతనంలో సగం వేతనం పింఛన్‌గా చెల్లిస్తారు. అంతేగాక ఆ పింఛన్‌కు ప్రతిఏటా కరువు భత్యాలు(డీఏలు) కలపడం, పీఆర్సీలు మారిన సమయాల్లో కొత్త వేతనాలు స్థిరీకరణ చేసి నూతన వేతనాలతో పింఛన్లు చెల్లించడం వంటివి చేస్తుంటారు. కానీ సింగరేణిలో అలాంటి విధానాలు అమలు కావడం లేదు. బొగ్గు గని కార్మికులు ఉద్యోగ విరమణ చేసిన రోజున ఖరారు చేసిన పింఛన్ మాత్రమే వారి మరణం వరకు చెల్లిస్తున్నారు. వాటిలో ఎలాంటి పెరుగుదల ఉండదు.

నిజానికి సింగరేణి రిటైర్డు కార్మికులు పొందుతున్న ఫించన్ సైతం ప్రభుత్వం కాని, సింగరేణి యాజమాన్యం కానీ చెల్లించడం లేదు. కార్మికులు సర్వీసులో ఉండగా తమ వేతనాల నుంచి కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్(సీఎంపీఎఫ్) సంస్థ ఏర్పాటు చేసిన ఫించన్ ఫండ్‌కు ప్రతి నెల నిర్ణీత మొత్తాలు జమచేస్తారు. వారు రిటైర్ అయిన పిదప సీఎంపీఎఫ్‌వో సంస్థ... కార్మికులు జమచేసిన సొమ్ము నుంచి ప్రతినెల ఫించన్‌గా కొంత మొత్తాలు చెల్లింపులు జరుపుతుంది. అది కూడా చివరి సారిగా కార్మికుడు పొందిన మూల వేతనంలో నాలుగోవంతు మాత్రమే ఫించన్‌గా ఖరారు చేసి, రిటైర్డ్ కార్మికుల చరమాంకం వరకు చెల్లిస్తున్నారు. ఫలితంగా నెలసరి రూ.500 నుంచి వేయి, రెండు వేల వరకు ఫించన్‌లు పొందే వారి సంఖ్య కోల్‌బెల్ట్‌లో వేలల్లో ఉంది. రోజురోజుకూ పెరుగుతున్న నిత్యావసర వస్తువల ధరలు, వైద్యఖర్చుల భారాలతో రిటైర్డ్ గని కార్మికుల కుటుంబాలు దయనీయంగా జీవితాలు నెట్టుకొస్తున్నాయి. తమ శ్రమ ద్వారా పొందిన రూ.కోట్లాది లాభాలను పాలకులు అభివృద్ధి సంక్షేమ పథకాలకు వినియోగించుకుంటూ ఉద్యోగ విరమణ చేసిన తమ కుటుంబాలను మాత్రం పట్టించుకోవడం లేదని రిటైర్డు కార్మిక కుటుంబాలు వాపోతున్నాయి. నిరుపేదల కంటే హీనంగా బతుకుతున్నా సింగరేణి రిటైర్డు కార్మికులనే సాకుతో తమకు తెల్లరేషన్ కార్డులు ఇవ్వడం లేదని కన్నీటి పర్యంతమవుతున్నారు.


తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పిదప గడిచిన 11 ఏళ్ల కాలంలో మూడు నాలుగు పర్యాయాలు తెల్లరేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేశామని అయినప్పటికీ నేటికీ అందని ద్రాక్షగానే మారాయని రిటైర్డు కార్మికులు అంటున్నారు. నిర్ణీత వార్షిక ఆదాయ పరిమితికి తమ ఫించన్ లోబడి ఉన్నప్పటికీ తెల్ల రేషన్ కార్డులు, వృద్ధాప్య ఆసరా ఫించన్‌లు ఇవ్వడం లేదని ఇకనైనా ప్రభుత్వం తమ గోడును ఆలకించాలని వేడుకుంటున్నారు.

డయాలసిస్‌కే చాలడం లేదు
రంగయ్య, రిటైర్డు సింగరేణి కార్మికుడు



సింగరేణిలో 28 ఏండ్లు పనిచేసిన. 2018లో రిటైర్ అయిన. ఫించన్ నెలకు రూ.13.500 మాత్రమే వస్తున్నది. 13 సంవత్సరాలుగా మూత్ర పిండాల వ్యాధికి వారానికి రెండు పర్యాయాలు కొత్తగూడెం వెళ్లి డయాలసిస్ చేయించుకుంటున్న. నాకు వచ్చే ఫించన్ డయాలసిస్‌కు, బస్సుల చార్జీలకే చాలడం లేదు. ప్రయివేటు ఆసుపత్రిలో ఒక్క సారి డయాలసిస్‌కు రూ.6వేలు తీసుకుంటున్నారు. రెండు పర్యాయాలు చేయించుకుంటే వారానికే ఫించన్ చాలడం లేదు. తెల్లరేషన్ కార్డు ఉంటే ప్రభుత్వ ఆసుప్రతిలో ఉచితంగా చేస్తారు. మూడు సార్లు దరఖాస్తు పెట్టినా తెల్లరేషన్ కార్డు ఇవ్వలేదు. నా భార్య బాలమ్మ సైతం గుండె సంబంధ వ్యాధిగ్రస్తురాలు. 2022లో రూ.25లక్షలు అప్పుతెచ్చి గుండెకు పేస్‌మేకర్ అమర్చి ప్రాణాలు కాపాడుకుంటున్నా. మూడు నెలలకు ఒక పర్యాయం ఆమెను హైదరాబాద్‌కు వైద్య చికిత్సకై తీసుకెళ్లాల్సి ఉంటుంది. తెల్ల రేషన్‌కార్డు ఉంటే ఉచిత వైద్య సేవలు అందేవి.

మూడుసార్లు దరఖాస్తు చేశా..
కొత్తపల్లి సాంబమూర్తి, రిటైర్డ్ సింగరేణి కార్మికుడు



సింగరేణిలో 39 ఏండ్లు ఉద్యోగం చేసి 2019లో దిగిపోయిన. ఫించన్ నెలకు రూ.17 వేలు వస్తున్నది. నా ఫించన్ పైనే నా భార్య, కొడుకు, నేను ఆధారపడి జీవిస్తున్నాం. తెల్లరేషన్ కార్డు కోసం మూడు సార్లు దరఖాస్తు ఇచ్చినా ఇంతవరకు ఇవ్వలేదు. ఏడాదికి నా పింఛన్ నిబంధనల మేరకు ఉన్నప్పటికీ తెల్లకార్డు ఇవ్వడం లేదు. ఇకనైనా ప్రభుత్వం దయచూపాలి.

భర్త మృతితో మనోవేదన..

(5వ పేజీ తరువాయి)

అప్పటినుంచి మనోవేదనతో ఉన్న ఆయన సతీమణి సీతారత్నం మంగళవారం గుండెపోటుతో మృతిచెందారు.

ఇద్దరూ సీపీఎం పోరాట యోధులే కాకుండా, కల్లూరు మండల పరిధిలోని లింగాల, ఎర్రబోయినపల్లి గ్రామాలకు సర్పంచులుగా 1964-2004 మధ్య 25ఏళ్ల పాటు సేవలు కూడా అందించారు. భద్రయ్య దంపంతులు ఖమ్మం జిల్లా సీపీఎంలో చురుకైన పాత్ర పోషించారు. మధిర, సత్తుపల్లి నియోజకవర్గాలో సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన అనేక ప్రజా ఉద్యమాల్లో పార్టీ శ్రేణులను ముందుకు నడిపించారు. నాటి మధిర నియోజకవర్గ ఎమ్మెల్యేలు బోడెపూడి వెంకటేశ్వరరావు, కట్టా వెంకటనరసయ్యలతో కలిసి భద్రయ్య పని చేశారు. ఆ రెండు నియోజకవర్గాల్లో రాజకీయంగా భద్రయ్య కుటుంబం మంచి గుర్తింపు పొందింది. భద్రయ్య, సీతారత్నం దంపతులు మూడురోజుల వ్యవధిలోనే మృతి చెందటంతో లింగాల, ఎర్రబోయినపల్లి గ్రామాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. భద్రయ్య దంపతుల మృతి పట్ల సీపీఎం రాష్ట్ర, జిల్లా నాయకత్వంతో పాటుగా పలు రాజకీయ పార్టీల నాయకులు సంతాపం ప్రకటించారు. భద్రయ్య దంపతులకు ఇద్దరు కుమారులు శ్రీనివాసరావు, స్టాలిన్, కుమార్తె రమాదేవి ఉన్నారు.

ప్రముఖుల సంతాపం...

మట్టూరి భద్రయ్య సతీమణి సీతారత్నం మృతి చెందిన సమాచారంతో సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు లింగాల గ్రామానికి చేరుకొని మృతదేహంపై సీపీఎం జెండా కప్పి ఘనంగా నివాళులర్పించారు. ఇంకా సీపీఎం రాష్ట్ర, జిల్లా కమిటీ నాయకులు మాచర్ల భారతి, మాదినేని రమేష్, చలమల విఠల్, శీలం సత్యనారాయణరెడ్డి, తన్నీరు కృష్ణార్జునరావు, టీఎస్‌యూటీఎఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లాల నాయకులు ఎం.వెంకటేశ్వరరావు, పారుపల్లి నాగేశ్వరరావు, నాగమల్లేశ్వరరావు, రాజశేఖర్‌లతోపాటుగా పెనుబల్లి, కల్లూరు మండలాల సీపీఎం నాయకులు సీతారత్నం మృతదేహంపై పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.

రాయనపేటలో విషాదం

(5వ పేజీ తరువాయి)

నివసించే వారు. తండ్రి మరణం తరువాత ప్రభుత్వ ఉపాధ్యాయురాలైన తల్లి కూడా రిటైర్డ్ కావడంతో ఆమె స్వగ్రామం రాయనపేటలోనే గత మూడేళ్లుగా నివసిస్తోంది. చౌదరి మృతదేహాన్ని తీసుకువచ్చేందుకు అతడి బంధువులు సోమవారమే గోవా వెళ్లారు. మృతదేహంతో బయలుదేరిన వారు మంగళవారం అర్ధరాత్రికి రాయనపేటకు వచ్చే అవకాశం ఉంది. బుధవారం ఉదయం ఆయన అంత్యక్రియలు నిర్వహించనున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.

ఒంటరితనమే బలితీసుకుందా?

ఆర్థికంగా నష్టాల పాలుకావడం, డ్రగ్స్ కేసులు చుట్టుముట్టడం, ఒకప్పుడు తనవెంట తిరిగిన వారు ముఖం చాటేస్తుండటం.. ఇలా అనేక కారణాల వల్ల కృష్ణ ప్రసాద్ మానసిక కుంగుబాటుకు గురై ఆత్మహత్యకు పాల్పడినట్టు చెబుతున్నారు. ఖరీదైన కార్లలో, సినీ ప్రముఖుల మధ్య దర్జాగా, విలాసంగా తిరిగిన కృష్ణ ప్రసాద్.. చివరకు అనామకంగా బలవన్మరణం చెందడాన్ని గ్రామస్థులు జీర్ణించుకోలేకపోతున్నారు. కుమారుడి కోసం తల్లిదండ్రులు గ్రామంలోని భూమిని కూడా విక్రయించారని తెలిసింది. దాంపత్య జీవితం కూడా సాఫీగా సాగకపోవడం, భార్య, కుమారుడు దూరం కావడం ఆయనను కుంగదీసిందని చెబుతున్నారు.

సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

టీయూసీఐ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు గుమ్మడి

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): సింగరేణి కార్మికుల హక్కుల సాధనే లక్ష్యంగా ఉద్యమిస్తామని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే, ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ) రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు గుమ్మడి నర్సయ్య తెలిపారు. అ సంఘటిత రంగంలో ఉన్న కార్మికవర్గం సమస్యల పరిష్కారానికి రాజీలేని ప్రయత్నాలు చేస్తామని తెలిపారు. మంగళవారం కొత్తగూడెంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 16న నిర్వహించే టీయూసీఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలన్నారు. రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కెచ్చర్ల రంగయ్య, మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా భిక్షం, మాజీ జడ్పీటీసీ చంద్ర అరుణ, నాయకులు గోపాలరావు, పెద్దబోయిన సతీష్, యాకూబ్ షావళి, గోసెల రమేష్, రాము, ధర్మా, ఆనంద్, పాయం వెం కన్న, రాయల సిద్దు తదితరులు పాల్గొన్నారు. గడిపల్లి కృష్ణ ప్రసాద్‌ను టీయూసీఐ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

బొగ్గు ఉత్పత్తిలో వెనుకబడిన సింగరేణి

రంగంలోకి ప్రోత్సాహక నగదు బహుమతులు

ఓపెన్ కాస్ట్‌లపైనే లక్ష్య సాధన ఆశలు

ఇల్లెందు, ఫ్రిబవరి 4, (ఆంధ్రజ్యోతి): మూడున్నర దశాబ్దాలుగా వరుసగా లాభాలు గడిస్తూ కార్మికులకు లాభాల్లో వాటా పంపిణీ చేస్తున్న సింగరేణి కాలరీస్ 2024-25 ఆర్థిక సంవత్సరం బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల్లో వెనుకబడింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 47.01 కోట్ల లాభాలు గడించి కార్మికులకు లాభాల్లో 33శాతం వాటాను పంపిణీ చేసిన సింగరేణి సంస్థ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి తీవ్ర స్థాయిలో యత్నాలు ప్రారంభించింది. లక్ష్యాల సాధనకు కార్మికులను కార్యోన్ముకులను గావించేందుకు చర్యలు చేపట్టింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా సాగుతున్న సింగరేణి కాలరీస్ జనవరి మాసాంతానికి నిర్దేశిత లక్ష్యాల్లో 3.88 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి వెనుకబడింది. జనవరి మాసాంతానికి 53.73 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించిన సింగరేణి మిగిలిన ఫిబ్రవరి



ఉత్పత్తిలో కీలకమైన ఓపెన్ కాస్ట్ బొగ్గు గని (ఫైల్)

మార్చి రెండు నెలల కాలంలో 18.27 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో లాభాల బాటలో సాగుతూ ప్రభుత్వ రంగ సంస్థలకే తలమానికంగా సాగుతున్న సింగరేణి 2024-25 ఆర్థిక సంవత్సరంలోనూ వెనుకబడిన ఉత్పత్తితో పాటు మిగిలిన బొగ్గు ఉత్పత్తిని సైతం సాధించేందుకు కసరత్తు ప్రారంభించింది. ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి రెండు నెలల కాలంలో 18.27 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించడానికి సింగరేణి కాలరీస్ యాజమాన్యం కార్మికులను లక్ష్యాల సాధనకు మరింత పట్టుదలతో కృషి చేసేందుకు నెలవారీ స్పెషల్ ఇన్సెంటివ్ స్కీంను ప్రకటించింది. ఈ మేరకు సింగరేని కాలరీస్ జనరల్ మేనేజర్ (పర్సనల్) సీఆర్పీ/పీఈఆర్/ఐఆర్/ఎస్/5525/ తేదీ 3.2.25న ప్రత్యేక ప్రోత్సాహక నగదు బహుమతులు ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. బొగ్గు ఉత్పత్తిలో పని చేస్తున్న ఎన్‌సీడబ్ల్యుఏ ఉద్యోగులకు వర్తించే రీతిలో అండర్ గ్రౌండ్, ఓపెన్ కాస్ట్ బొగ్గుగనుల్లో, కోల్ హ్యాండ్లింగ్, కోల్ స్క్రీనింగ్ ప్లాంట్‌లలో పనిచేసే కార్మికులకు స్పెషల్ ఇన్సెంటివ్ స్కీంను వర్తింప చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ స్కీంకు అర్హత పొందడానికి కార్మికుడికి ఉద్యోగికి నెలకు 22 మస్టర్లు కలిగి ఉండాలి, అదే విధంగా ప్రమాదాలకు తావులేకుండా బొగ్గు ఉత్పత్తులు సాధించాల్సి ఉంటుంది. అంతేకాక లీవ్‌లు, సిక్ లీవ్‌లు, ఎరండ్ లీవ్‌లు, స్పెషల్ లీవ్‌లు, వేతనం నష్టం సెలవులు, మెటర్నిటి లీవ్‌లు, ఛైల్డ్‌కేర్ లీవ్‌లు లేకుండా లాక్‌అవుట్‌లు, సమ్మెలు, రెస్ట్‌లు, శిక్షణ కార్యక్రమాలకు హాజరు కాకుండా విధులకు హాజరైన వారినే స్పెషల్ ఇన్సెంటివ్ స్కీంకు అర్హులుగా ప్రకటించారు. గతంలో వార్షిక క్రీడలు, రీజినల్ మీట్‌లు లాంటి క్రీడాపోటీలు ఏర్పాటు చేసి ఉంటే వాటిని ఉత్పత్తికి అంతరాయం లేకుండా గైర్హాజర్లకు తావులేకుండా షెడ్యూల్ రూపొందించుకోవాలని ఆదేశాల్లో పేర్కొన్నారు.

ప్రోత్సాహక బహుమతులు ఇలా..

స్పెషల్ ఇన్సెంటివ్ పొందడానికి అండర్ గ్రౌండ్ బొగ్గు గనులను రెండు క్యాటగిరీలుగా విభజించారు. నెలకు కేటగిరీ-1లో 100 శాతం నుంచి 104 శాతం ఉత్పత్తి చేసే కార్మికులకు రూ.1500, 105 శాతం నుంచి 109 శాతం వరకు రూ.2000, 110శాతం పైగా సాధించిన వారికి రూ.2500 చె



ల్లించాలని, కేటగిరీ-2 విభాగంలో రూ.1200, రూ.1700, రూ.2200 చొప్పున చెల్లించాలని నిర్ణయించారు. ఓపెన్ కాస్ట్ బొగ్గు గనులను సైతం ఇన్సెంటివ్ స్కీంలో రెడు క్యాటగిరీలుగా విభజించారు. క్యాటగిరీ-1 విభాగంలో సత్తుపల్లి జేవీఆర్ ఓసీ, మణుగూరు పీకే ఓసీ, రామగుండం మూడవ ఓసీ, రామగుండం-1వ ఓసీ, రామగుండం-2వ ఓసీ విభాగంలో సైతం ఉత్పత్తి శాతాన్ని బట్టి నెలకు రూ.1500, రూ.2000, రూ.2500 చెల్లించాలని నిర్ణయించారు. అదే విధంగా ఓపెన్ కాస్ట్ గనుల రెండవ కేటగిరీలో సత్తుపల్లి కిష్టారం ఓసీ, ఇల్లెందు జేకే-5 ఓసీ, కోయగూడెం ఓసీ-2, మణుగూరు ఓసీ, గోదావరిఖని-5 ఓసీ, భూపాలపల్లి కేటీకే ఓసీ-2, కేటీకే-3, ఖైరీగూడ ఓసీ, రామకృష్ణాపూర్ ఓసీ, కళ్యాణఖని ఓసీతో పాటు శ్రీరాంపూర్ ఓసీ-2, ఇందారంఖని ఓసీ మైన్స్ ఉన్నాయి. ఈ గనుల్లో ఉత్పత్తి శాతాన్ని బట్టి వరుసగా రూ.1200, రూ.1700, రూ.2200 చొప్పున చెల్లించాలని నిర్ణయించారు. కాగా సీహెచ్‌పీలు, సీఎస్పీలలో సైతం రెండు క్యాటగిరీలుగా విభజించి ఇన్సెంటీవ్ చెల్లించలని నిర్ణయించారు. కేటగిరీ 1లో ఉన్న సీహెచ్‌పీలకు ఉత్పత్తి శాతాన్ని బట్టి నెలకు రూ.1500, రూ.2000, రూ.2500 చెల్లించాలని, కేటగిరీ 2 విభాగంలో రూ.1200, రూ.1700, రూ.2200 చొప్పున నెలవారీ ఇన్సెంటీవ్‌లు చెల్లించాలని యాజమాన్యం నిర్ణయించింది.

బీఆర్ఎస్ నేతలను అదుపులోకి తీసుకున్న పోలీసులు

ఇల్లెందు, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ ఎదుట ఆందోళనకు వెళ్తున్నారన్న సమాచారంతో ఇల్లెందులో పోలీసులు మంగళవారం ఉదయం పలువురు బీఆర్ఎస్ నాయకులను అదుపులోకి తీసుకున్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ దిండిగాల రాజేందర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ జేకే శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు సిలివేరు సత్యనారాయణ, అబ్దుల్ నబిలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం నాయకులు అసెంబ్లీ ముట్టడికి వెళ్లడం లేదని వెల్లడించడంతో వారిని విడిచిపెట్టారు. ప్రజాసమస్యలపై పోరాడుతున్న బీఆర్ఎస్ నాయకులను అక్రమంగా అదుపులోకి తీసుకోవడం, అరెస్టులు చేయడం సమంజసం కాదని, అప్రజాస్వామికమని అక్రమ నిర్బంధాన్ని ఈ సందర్భంగా నాయకులు నిరసించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అరాచక పాలన సాగుతోందని అన్నారు. అరెస్టులతో భయపెట్టలేరని అన్నారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ ఎళ్లప్పుడూ పోరాటాలు నిర్వహిస్తుందని పేర్కొన్నారు.

ముగ్గురి హత్య కేసులో జీవిత ఖైదు

ఖమ్మం లీగల్, ఫ్రిబవరి 4(ఆంధ్రజ్యోతి): మద్యంలో విషం కలిపి ముగ్గురిని హతమార్చిన ఘటనలో నిందితుడికి జీవితఖైదు విధిస్తూ ఖమ్మం ఎస్సీ, ఎస్టీ జిల్లా ప్రత్యేక న్యాయస్థానం న్యాయాధికారి డి.రామ్‌ప్రసాద్ మంగళవారం తీర్పుచెప్పారు. తిరుమలాయపాలెం మండలం చంద్రుతండాకు చెందిన బోడ వెంకన్న తిరుమలాయపాలెం పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు కథనం ప్రకారం.. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం చంద్రుతండాలో బోడ చిన్నా అలియాస్ బిచ్చా అనే వ్యక్తి కుటుంబానికి అదే గ్రామానికి చెందిన అతడి బంధువులు బోడ హరిదాస్ కుటుంబానికి భూమి తగాదాలు ఉన్నాయి. ఈ క్రమంలో నిందితుడు బిచ్చా సోదరుడు మృతి చెందడంతో 2021 ఆగస్టు 14న అతడి దశదిశ కర్మ నిర్వహించారు. ఈ నేపథ్యంలో నిందితుడు బిచ్చా తన ప్రత్యర్థులను హతమార్చాలని నిర్ణయించుకున్నాడు. దాంతో బోడ వెంకన్న తండ్రి హరిదాస్, పెదనాన్న కొడుకు భద్రి, బాబాయ్ మల్సూర్‌ను బిచ్చా తన అన్న దశదిన కర్మల సందర్భంగా భోజనానికి పిలిచాడు. దాంతో హరిదాస్, భద్రి, మల్సూర్ సాయంత్రం 6గంటలకు బిచ్చా ఇంటికి భోజనానికి వెళ్లారు. ఈ సందర్భంగా నిందితుడు బిచ్చా పథకం ప్రకారం రెండు మద్యం బాటిళ్లలో విషం కలిపి హరిదాస్, భద్రి, మల్సూర్‌కు పోశాడు. దాన్ని తాగిన వెంటనే ముగ్గురు స్పృహ తప్పారు. వెంటనే స్థానికులు వారిని సమీపంలోని మహబూబాబాద్ జిల్లా మరిపెడ బంగ్లా ఆసుపత్రికి తీసుకెళ్లారు. అయితే వారి పరిస్థితి విషమంగా మారడంతో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వారిని పరిశీలించిన వైద్యులు ముగ్గురు మృతి చెందారని నిర్ధారించారు. దాంతో మృతుల్లోని బోడ హరిదాస్ కుమారుడు బోడ వెంకన్న తిరుమలాయపాలెం పోలీస్‌స్టేషన్‌లో బోడా బిచ్చాతో పాటు మరో నలుగురిపై 2021 ఆగస్టు 15న ఫిర్యాదు చేశాడు. దాంతో విచారణ నిర్వహించిన పోలీసులు నిందితులపై కేసు నమోదుచేసి కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు. కేసును విచారించిన న్యాయాధికారి డి.రామ్‌ప్రసాద్ 20 మంది సాక్షులను విచారించారు. మొదటి ముద్దాయి బోడ బిచ్చాపై నేరం రుజువు కావడంతో అతడికి జీవితఖైదుతో పాటు రూ.30వేలు జరిమాన విధిస్తూ మంగళవారం తీ ర్పు చెప్పారు. మిగిలిన నలుగురు నిందితులపై నేరం రుజువు కాకపోవడంతో వారిని నిర్దోషులుగా ప్రకటించారు. ప్రాసిక్యూషన్ తరపున ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి.కృష్ణమోహన్‌రావు, లైజన్ ఆఫీసర్లు శ్రీకాంత్, నాగేశ్వరరావు సహకరించారు.

ముగ్గురికి పది సంవత్సరాల కఠిన కారాగార శిక్ష

కొత్తగూడెం లీగల్, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): గంజాయి కేసులో పది సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష విధి స్తూ కొత్తగూడెం ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి (ఎఫ్ఏసీ స్పెషల్ జడ్జి ఫర్ ఎన్‌డీపీఎస్ మొదటి అదనపు జిల్లా జడ్జి) పాటిల్ వసంత్ మంగళవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలిలా ఉన్నాయి.. టేకులపల్లి సబ్ ఇన్‌స్పెక్టర్ జి. ప్రవీణ్‌కుమార్ 2019 నవంబరు 11న టేకులపల్లి సెంటరులో వాహన తనిఖీ చేస్తుండగా మహబూబాబాద్‌కు చెందిన గూడూరు మండలానికి చెందిన భూక్య రాము, బోడా సుమన్, నల్గొండ జిల్లా నార్కెట్‌పల్లి పల్లిపాడుకు చెందిన బొంతు శంకరయ్య పసుపురంగు గల టీఆర్ నెంబర్ గల ఆటోను టేకులపల్లి బోడుకు వెళ్లే సెంటరులో నిలిపి పరిశీలించగా ఆ ఆటోలో గంజా యి ప్యాకెట్లు ఉన్నాయని వాటి బరువు 31కేజీ 165 గ్రాములు. వాటి విలువ రూ.4,67,470లు కలిగి ఉందని టేకులపల్లి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. దర్యాప్తు అనంతరం అప్పటి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి. రాజు కోర్టులో చార్జీషీట్ దాఖలు చేశారు. నేరం రుజువు కాగా ఒక్కొక్కరికి పది సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, ఒక్కొక్కరికి లక్ష రూపాయల జరిమాన విధిస్తూ న్యాయాధికారి తీర్పు చెప్పారు.

డీఆర్‌డీఏలో రెండో సారి ఏజే ఆడిట్

నాలుగు నెలల్లోనే రెండోసారి ఆడిట్‌పై చర్చ

ఇతరశాఖలను పిలిపిస్తున్న బృందాలు

ఖమ్మం సంక్షేమ విభాగం, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రతి రెండు నుంచి మూడేళ్లకు ఒక సారి ఆడిట్ జనరల్(ఏజే) ఆడిట్ నిర్వహించటం సర్వసాదారణంగా జరుగుతుంది. కానీ ఖమ్మం జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ కార్యాలయంలో కేవలం నాల్గు నెలల కాలంలోనే రెండు సార్లు ఏజే ఆడిట్ జరగటం ఖమ్మం జిల్లాలోని డీఆర్‌డీఏ ఉపాధి హామీ ఉద్యోగుల్లో గుబుల లేపుతోంది. జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖలో అక్టోబరు మాసంలో ఏజే ఆడిట్ నిర్వహించారు. పక్షం రోజులు పాటుగా కామేపల్లి, తల్లాడ, ఏన్కూరు, రఘునాథపాలెం మండలాలతో పాటుగా జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ కార్యాలయంలో ఆడిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనాలు ఆడిట్ అధికారులు పరిశీలించారు. ఎక్కువ సంఖ్యలో ఆడిట్ అభ్యంతరాలు గుర్తించారు. దీంతో ఏజే ఆడిట్ అధికారులు కమిషనర్ ఆఫ్ రూరల్ డెవలెప్‌మెంట్(సీఆర్‌డీ)కు అభ్యంతరాలపై ఫిర్యాదులు రాశారు. తర్వాత సీఆర్‌డీ అధికారుల పిలుపు మేరకు పలుమార్లు జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ అధికారులు ఫైనాన్స్‌కు సంబంధించిన ఫైల్స్ పట్టుకొని హైదరాబాద్ సీఆర్‌డీ కార్యాలయానికి వెళ్లారు. అయినా జిల్లా డీఆర్‌డీఏ అధికారులు ఇచ్చిన సమాదానాలకు సంతృప్తి చెందని సీఆర్‌డీ అధికారులు మరోసారి ఏజే ఆడిట్ చేపట్టాలని ప్రత్యేక బృందాన్ని ఖమ్మానికి పంపారు. ఖమ్మానికి వచ్చిన ఏజే ఆడిట్ అధికారులు డీఆర్‌డీఏ కార్యాలయంలో కాకుండా ఖమ్మంలోని టీటీడీసీలో ఏజే ఆడిట్ నిర్వహిస్తున్నారు. డీఆర్‌డీఏ సమన్వయంతో పనిచేసిన పంచాయతీరాజ్ ఇతర శాఖల అధికారులను అక్కడకు పిలిపించి ఆడిట్ అభ్యంతరాలపై వివరణలను తీసుకుంటున్నారు. నాల్గు నెలల కాలంలోనే రెండో సారి ఆడిట్ జరగటంతో నిబంధనలు అతిక్రమించిన అధికారుల గుండెలు గుబేల్ మంటున్నాయి. నాలుగు నెలలో కాలంలోనే రెండో సారి ఆడిట్ జరగడం డీఆర్‌డీఏలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.



ఆడిట్‌లో పాల్గొన్న అధికారులు

రాష్ట్రస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను విజయవంతం చేయండి

కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటరు, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను విజయవంతం చేయాలని అసోసియేషన్ భద్రాద్రి జిల్లా కార్యదర్శి డాక్టర్ సావిత్రి పిలుపునిచ్చారు. మంగళవారం కొత్తగూడెం పట్టణంలోని హనుమాన్‌బస్తీలో కొత్తగూడెం బ్యాడ్మింటన్ ఇండోర్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో పాల్గొని వివరాలు వెల్లడించారు. గురువారం నుంచి ఈ నెల 9వ తేదీ వరకు నాలుగు రోజులపాటు కొత్తగూడెంలోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించే ఈ పోటీల్లో తెలంగాణ వ్యాప్తంగా సుమారు 450మంది క్రీడాజట్లు, క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. తొలిసారి రాష్ట్రస్థాయి పోటీలను కొత్తగూడెంలో నిర్వహించేందుకు వచ్చిన అవకాశాన్ని వినియోగించుకుని ఎటువంటి అసౌకర్యాలు క్రీడాకారులకు జరగకుండా చూసుకుంటామని పేర్కొన్నారు. 35 సంవత్సరాల నుంచి 85 సంవత్సరాల వరకు మహిళలకు, పురుషులకు జట్టు, వ్యక్తిగత విభాగాల్లో పోటీలు ఉంటాయన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే క్రీడాకారులకు వసతి సౌకర్యంతోపాటు భద్రతతో కూడిన రక్షణను కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని వివిధ క్రీడా అసోసియేషన్ల క్రీడాకారులు ఈ పోటీలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్, హసన్, ఉదయ్‌కుమార్, అఫ్జల్, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్, సీనియర్ క్రీడాకారులు గుమ్మడి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

'పది' విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి: పీవో



విద్యార్థులతో మాట్లాడుతున్న పీవో

బూర్గంపాడు, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థలపై సంబంధిత హెచ్‌ఎం, వార్డెన్లు, సబ్జెక్ట్ టీచర్లు ప్రత్యేక దృష్టి సారించి పిల్లలందరూ అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. మంగళవారం బూర్గంపాడు మండల పరిధిలోని ఉప్పుసాక గ్రామంలో గల గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని పరిసరాలు, తరగతి గదులు అపరిశుభ్రంగా ఉండడం, సైన్స్ ల్యాబ్ నిర్వహణ తీరు సరిగా లేకపోవడంతో హెచ్‌ఎంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం పదవ తరగతి పిల్లలతో ప్రత్యేకంగా సమావేశమై పాఠశాలలో సౌకర్యాలు గురించి, కొత్తగా ప్రవేశపెట్టిన మెనూ అమలు చేస్తున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు సబ్జెక్టులలో వెనుకబడ్డ పిల్లలకు ప్రత్యేక తరగతులు తీసుకోవాలని ప్రతి రోజు క్రమం తప్పకుండా స్టడీ అవర్స్ తప్పనిసరిగా నిర్వహించి పిల్లలలో ఉన్న పరీక్షల భయాన్ని పోగొట్టాలని సూచించారు.

తొలిసారి సూర్యప్రభ వాహనంలో..

రామయ్యకు తిరువీధి సేవ

రథసప్తమి సమయాన విశేష కార్యక్రమం

భద్రాచలం, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): రథ సప్తమిని పురస్కరించుకొని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన భద్రాచలంలోని సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో మంగళవారం స్వామి వారికి ప్రత్యేక సేవలు నిర్వహించారు. రథ సప్తమిని సమయాన శ్రీ సీతారామచంద్రస్వామికి నూతన పట్టు వస్త్రాలను వైదిక సిబ్బంది ధరింపజేశారు. అనంతరం వేకువజామున సూర్యప్రభ వాహనంలో స్వామి వారిని ఆసీనులను చేసి సూర్యుడికి ఎదురుగా తూర్పుముఖంగా సేవ కొనసాగిస్తూ ఆదిత్య హృదయపారాయణంను, శ్రీరామస్తుతిని దేవస్థానం స్థానాచార్యులు కేఈ స్థలశాయి ఉపదేశాత్మకంగా నిర్వహించారు అనంతరం విశేష ప్రసాద నివేదన చేసి రథ సప్తమి సమాయన తొలిసారిగా సూర్యప్రభ వాహనంలో తిరువీధి సేవ దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించారు. రాత్రి చంద్రప్రభ వాహనంలో రామయ్యకు తిరువీధి సేవ నిర్వహించగా భక్తులు స్వామి వారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమాల్లో దేవస్థానం ఈవో ఎల్.రమాదేవి,, సీసీ శ్రీనివాసరెడ్డి, ఉప ప్రధాన అర్చకులు అమరవాది గోపాలాచార్యులు, కోటి శ్రీమన్నారాయణాచార్యులు, అర్చకులు అమరవాది వెంకట్రామన్ పాల్గొన్నారు.



భద్రాద్రి రామయ్యకు తిరువీధి సేవ..



ఖమ్మం గుంటుమల్లన్న ఆలయంలో సూర్యభగవానుడికి అభిషేకం

ఘనంగా రథసప్తమి

ఖమ్మం సాంస్కృతికం: రథ సప్తమి పర్వదినాన్ని మంగళవారం జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. తెల్లవారు ఝామునుంచే ఇళ్లవద్ద, ఆలయాల్లో సంప్రదాయ భక్తి కార్యక్రమాలను పాటిచారు. ప్రతిఏటా మాఘమాసం శుక్లపక్షం సప్తమి తిథిని రథ సప్తమిగా పాటిస్తారు. భూమిపై సకల జీవరాశులు సుభిక్షంగా ఉండేందుకు సూర్యభగవానుడు కారణం కనుక సూర్యఆరాధనకు ప్రాధాన్యం ఇచ్చారు. సూర్యుని వాహనం ఏడు గుర్రాలను ఏడు వారాలకు ప్రతి రూపంగా భావిస్తారు. ఏడాదిలో పన్నెండు రాశులకు సూర్యుడు ఈ రథం పైనే పయనిస్తాడని నమ్మిక. సూర్యుడు దిశ మారే కాలగమనాన్ని స్వాగతిస్తూ సంప్రదాయ కార్యక్రమాలను పాటించారు. రథసప్తమి నుంచి వేసవికాలం మొదలై పగటి ఉష్ణోగ్రతలు అధికం అవుతాయి. కాలమార్పునకు అనుగుణంగా ప్రకృతి విలసిల్లాలని కోరుతూ సూర్యఆరాధన జరిపారు. జిల్లేడు ఆకులు, తదితర పూజా ద్రవ్యాలతో స్నానించటంతోపాటు సూర్యనమస్కారాలు, సూర్యదేవుని ఆరాధనతోపాటు ఆలయాల్లోసూర్య భగవానుడ్ని ప్రత్యేకంగా పూజించారు. పిత్ళ, దేవరుషి తర్పణాలను ఇచ్చారు. గుంటుమల్లేశ్వర స్వామి దేవలయంలో ఉన్న సూర్య భగవానుడి విగ్రహాల వద్ద పూజలు నిర్వహించారు.

క్రైం సమాచారం

చెట్టుకు ఉరివేసుకుని మహిళ ఆత్మహత్య

దమ్మపేట, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో చెట్టుకు ఉరివేసుకుని మహిళ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన పాకలగూడెం గ్రామంలో మంగళవారం ఆలస్యంగా వెలుగు చూసింది. ఈఘటనకు సంబంధించి దమ్మపేట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పార్కలగండి పంచాయతీ పరిధిలోని పాకలగూడెం గ్రామానికి చెందిన మడకం లక్ష్మి (45) మద్యం సేవించి కుటుంబసభ్యులతో తరచూ గొడవపడి తాను చనిపోతానంటూ బెదిరింపులకు పాల్పడేది. ఈ క్రమంలో గతనెల జనవరి 19న పార్కలగండిలో ఒక ఫంక్షన్ జరగగా పంక్షనుకు హాజరైన ఆమె ఇంటికి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు ఆమె ఆచూకీ కోసం ఫంక్షన్‌కు వెళ్లిన బంధువులను ఆరా తీయగా మద్యం సేవించి వెళ్లినట్లు తెలిసింది. ఆ రోజు నుంచి ఆమె ఇంటికి రాకపోవటంతో అన్నిచోట్ల వెతికిన కనిపించలేదు. ఈ క్రమంలో పశువుల కాపరులు కొందరు పశువులను మేత కోసం గ్రామ సమీపంలో ఉన్న గుట్టకు మంగళవారం తోలుకు వెళ్లారు. గుట్టమీద మహిళ చెట్టుకు చీరతో ఉరి వేసుకుని గుర్తుపట్టని విధంగా మృతి చెంది కనపడటంతో గ్రామస్థులకు సమాచారం ఇచ్చారు. గ్రామస్థులు పోలీసులకు సమాచారం ఇవ్వటంతో ఎస్ఐ సాయి కిషోర్‌రెడ్డి తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి విచారించగా పాకలగూడెం గ్రామానికి చెందిన మహిళదిగా గుర్తించారు. మృతురాలి కుమారుడు సురేష్ దమ్మపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్ఐ సాయికిషోర్‌రెడ్డి కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు. ఈ విషయంపై ఎస్ఐను వివరణ కోరగా శవాన్ని పరీశీలించగా 13రోజుల క్రితమే ఉరి వేసుకొని పాల్పిడినట్లు అనుమానిస్తున్నట్లు తెలిపారు. శవం పూర్తిగా కుళ్లిపోయిందని శరీరంపై ఉన్న దుస్తుల ఆధారంగా శవాన్ని గుర్తించినట్లు తెలిపారు.

ఊట్లపల్లి సమీపంలో లారీ బోల్తా

అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఊట్లపల్లి సమీపంలో సోమవారం అర్థరాత్రి సమయంలో లారీ బోల్తా పడింది. భద్రాచలం వైపు నుంచి అశ్వారావుపేట వైపుకు కోళ్లకు వేసే దాణాతో వస్తున్న ఊట్లపల్లి సమీపంలో మూలమలుపు వద్ద లారీ రోడ్డు కిందకు దూసుకెళ్లి పల్టీలు కొట్టింది. దీంతో లారీ ముందుభాగం చాలా వరకు దెబ్బతిన్నది. ప్రమాదంలో లారీ డ్రైవర్‌కు స్వల్పంగా గాయాలు అయ్యాయి.

గుండెపోటుతో ఐసీడీఎస్ ఉద్యోగి మృతి

దమ్మపేట, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి) : దమ్మపేట ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఎండీ యాకూబ్‌పాషా (48) మంగళవారం ఖమ్మంజిల్లా కల్లూరు గ్రామంలో ఆయన నివాసంలో గుండెపోటుతో మృతి చెందారు. ఐసీడీఎస్ కార్యాలయంలో 2022 నుంచి విధులు నిర్వహిస్తున్నాడు. ఈ విషయం తెలుసుకున్న సీడీపీవో హేమసత్య ఆయన మృతదేహాన్ని సందర్శించి తక్షణ ఆర్థికసహాయంగా రూ.30 వేలు అందించారు. సూపర్ వైజర్లు శ్రీదేవి, నాగమణి, సామ్రాజ్యం, జ్ఞానసుందరి, రఘుపతి, మేరి నిర్మల విజయలక్ష్మి, ఆఫీసు సిబ్బంది సిద్దూ, వీరేందర్‌లు, పలువురు అంగన్‌వాడీ టీచర్లు ఆయన మృతికి సంతాపం తెలిపారు.

ఆలయ అర్చకుడి మృతి

ఎర్రుపాలెం, ఫిబ్రవరి4(ఆంధ్రజ్యోతి): జమలాపురం ఆలయంలో అర్చకుడిగా పనిచేస్తున్న కొరివి సుబ్రహ్మణ్యశాస్త్రి (54) మంగళవారం గుండెపోటుతో మృతిచెందాడు. శ్రీదేవి భూదేవి సమేతంగా నిత్యం నిర్వహించే శ్రీవారి నిత్య కల్యాణాన్ని సుబ్బయ్యశాస్త్రి వైభవంగా నిర్వహిస్తూ కళ్యాణబ్రహ్మగా పేరుగాంచారు. ఆలయంలో కొన్ని వేల నిత్యకళ్యాణాలు నిర్వహించిన ఘనతను ఆయన సొంతం చేసుకున్నారు. ఉగాది పంచాంగ శ్రవణంతోపేరు పొందారు. సీనియర్ అర్చకుడుగా అందరి మన్ననలు పొందిన ఆయన మృతి తీరని లోటని పలువురు పేర్కొన్నారు. ఆయన మృతదేహాన్ని ఈవో జగన్మోహన్‌రెడ్డి, అర్చకులు సిబ్బంది సందర్శించి నివాళులర్పించారు. దేవాదాయశాఖ తరుపున రూ.20వేలను ఆయన కుటుంబసభ్యులకు అందించారు.

రైలు కిందపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

ఖమ్మంక్రైం, ఫిబ్రవరి4(ఆంధ్రజ్యోతి): రైలు కింద పడి గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందిన సంఘటన ఖమ్మం నగర పరిధిలో జరిగింది. రైల్వేపోలీసులు కథనం ప్రకారం సుమారు 35 ఏళ్ల వయస్సున్న గుర్తుతెలియని వ్యక్తి ఖమ్మం నుంచి పందిళ్లపల్లివైపు వెళ్లే ట్రాక్‌పై రైలు కిందపడి మృతిచెంది ఉన్నాడని సమాచారం రావడంతో రైల్వేపోలీసులు సంఘటనస్థలం వద్దకు చేరకుని పరిశీలించారు. అనంతరం అన్నం శ్రీనివాసరావు సహకారంతో మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురికి తరలించినట్టు రైల్వేపోలీసులు తెలిపారు.

'డయల్ 100'కు జనవరిలో 4056 కాల్స్

ఖమ్మంక్రైం, ఫిబ్రవరి4(ఆంధ్రజ్యోతి): డయల్100కు జనవరి నెలలో 4056 కాల్స్ వచ్చాయని, వాటిపై విచారణ జరిపి 57కేసులు నమోదు చేశామని సీపీ సునిల్‌దత్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొంతమంది ఫేక్ కాల్స్ చేస్తున్నారని అత్యవసర సమయాల్లో మాత్రమే ఫోన్ చేయాన్నారు.

వేధింపుల కేసులో మరో ఇద్దరిపై కేసు నమోదు

కారేపల్లి ఫిబ్రవరి4: (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని రేలకాయలపల్లి ఆశ్రమ పాఠశాలలో జరిగిన బాలురపై లైంగిక వేధింపుల విషయంలో మరో ఇద్దరిపై కేసు నమోదైంది. డిప్యూటీ వార్డెన్ భూక్యా వెంకటేశ్వర్లుపై సోమవారం పోక్సో కేసు నమోదు కాగా విద్యార్థులు తమపై జరిగిన లైంగిక వేధింపుల విషయంపై ప్రధానోపాధ్యాయుడు నూనవత్ శ్రీనివాస్‌రావు, ఏటీ డబ్ల్యూవో జహిరుద్దీన్ విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యహరించారనే ఆరోపణలపై పోలీసులకు వచ్చిన ఫిర్యాదు మేరకు వారిద్దరిపైనా కేసు నమోదు అయింది. దీంతో మొత్తం ముగ్గురిపై కేసు నమోదు అయింది.

తలుపులు పగులగొట్టి బంగారం అపహరణ

ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): ఇంట్లో ఎవరులేనిది గమనించిన గుర్తుతెలియని దొంగలు ఇంటి తలుపులు పగులగొట్టి ఇంట్లో ఉన్న బంగారం, వెండి, నగదు అపహరించిన సంఘటన ఏదులాపురం మున్సిపాలిటి పరిధిలోని సాయినగర్-2 కాలనీలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. సాయినగర్ కాలనీకి చెందిన పగడాల నాగేశ్వరరావు కుమార్తె కొత్తగూడెంలోని ఓ హస్టల్‌లో చదువుకుంటుంది. ఆమెకు ఆరోగ్యం బాగలేకపోవడంతో సోమవారం రాత్రి నాగేశ్వరరావు దంపతులు ఇంటికి తాళం వేసి కొత్తగూడెం వెళ్లారు. ఇది గమనించి గుర్తుతెలియన వ్యక్తులు ఇంటి వెనుక బాగం తలుపులు పగులగొట్టి ఇంట్లోకి చొరబడి 23 తులాల బంగారం, 30 తులాల వెండి, రూ.3లక్షల 25 వేల నగదు అపహరించుకుపోయారు.



'అక్షరాలతోవ' పోస్టర్ ఆవిష్కరణ

9న జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో వార్షికోత్సవం

ఖమ్మంసాంస్కృతికం,ఫిబ్రవరి4 (ఆంధ్రజ్యోతి): అక్షరాలతోవ 9వవార్షికోత్సవ పోస్టర్‌ను మంగళవారం ప్రముఖ సాహితీవేత్త మువ్వా శ్రీనివాసరావు, విద్యావేత్త ఐవీరమణారావు న్యూఇరా స్కూల్‌లో ఆవిష్కరించారు. కథ, కవిత్వం వంటి ప్రక్రియల్లో కవి రచయితలను ప్రోత్సహించటమే కాక బాలసాహిత్యం దిశగా కూడా సంస్థ విశేష కృషి చేస్తోందన్నారు. ఈనెల9న జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉదయం 10గంటలకు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాధ్యులు రాచమళ్ల ఉపేందర్, దాసరోజు శ్రీనివాస్ పాల్గొన్నారు.

రైతుబజార్ కూరగాయల ధరలు

(కిలో ఒక్కంటికి రూపాయల్లో)

టమాటా	16 రూ.
వంకాయ	34
గుత్తి వంకాయ	40
బీరకాయ	54
పచ్చిమిర్చి	28
బెండకాయ	44
బెండకాయ	48
పొట్లకాయ	34
దోసకాయ	34-44
చిక్కుడు	44
నాటుచిక్కుడు	70
గోరుచిక్కుడు	54
క్యాబేజీ	20
దొండ	34-40
సొరకాయ	18
క్యారెట్	28
క్యాప్సికం	58
ఆలుగడ్డ	30
ఉల్లిగడ్డ	40-45
కోడిగుడ్ల ట్రై (30 గుడ్లు)	155
కొత్తిమీర కట్ట	20

- ఆంధ్రజ్యోతి, ఖమ్మం మార్కెట్

సినిమా
నగరంలో చిత్రాలు..

వినోద:	మదగజరాజు
శ్రీనివాస:	డాకూ మహరాజ్
సాయిరాం:	రాచరికం
కేపీఎస్:	రిధమ్‌ఆఫ్‌లవ్/ ప్రేమిస్తావా
తిరుమల:	సంక్రాంతికి వస్తున్నాం
సినీగెలాక్సీ:	డియర్ కృష్ణా

నాయీబ్రాహ్మణ సేవా సంఘం ప్రమాణ స్వీకారం



ప్రమాణ స్వీకారం చేస్తున్న నాయీ బ్రాహ్మణసేవా సంఘం నాయకులు

ఖమ్మంచర్చికాంపౌండ్, ఫిబ్రవరి4(ఆంధ్రజ్యోతి): నగర నాయీబ్రాహ్మణ సేవా సంఘం ప్రమాణస్వీకారం కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. నగరంలోని ఓఫంక్షన్‌హాల్‌లో ఈకార్యక్రమంలో సంఘం నగర అధ్యక్షుడుగా యలమందల జగదీష్, ప్రధాన కార్యదర్శిగా గుండ్లపల్లి శ్రీనివాసరావు ప్రమాణస్వీకారం చేయించారు. ఈకార్యక్రమంలో శీలంశెట్టి వీరభద్రం, నాయీబ్రాహ్మణ సంఘం ఐక్య వేదిక అధ్యక్షుడు ఎం.లింగం నాయీ, గుంజపడుగు హరిప్రసాద్, మానాల కిషన్, ఆలేటి సత్యనారాయణ,నంద్యాల నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి విరాళం

సత్తుపల్లిరూరల్, ఫిబ్రవరి4(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ద్వారకాపూరి కాలనీ రోడ్ నెం.7లో ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవాలయం నిర్మాణం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో దాతలు రూ.58,116విరాళంగా అందజేసినట్లు నిర్వహకులు తెలిపారు.

చారిత్రక ఆనవాళ్లు ప్రస్ఫుటించాలి

- పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలి
- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- పర్యాటక ప్రాంతాలపై సమీక్ష



అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

ఖమ్మంకలెక్టరేట్, ఫిబ్రవరి4(ఆంధ్ర జ్యోతి): జిల్లాలో పర్యాటక ప్రాంతాలను చరిత్ర ప్రస్ఫుటించేలా అభివృద్ధి చేయాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి తన క్యాంప్ కార్యాలయంలో పురావస్తు, పర్యాటకశాఖ అధికారులతో సమీక్ష జరిపారు. నేలకొండపల్లి బౌద్ధస్థూపం, పాలేరు లేక్, ఖమ్మం ఖిల్లా పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై ప్రధానంగా సమీక్షించారు. చారిత్రాత్మక ప్రాంతాల వద్ద సిమెంట్ కట్టడాలను తగ్గించాలని, అక్కడ చేపట్టే ప్రతి అభివృద్ధి పనిలో మన చరిత్ర ప్రతిబింబించేలా చర్యలు తీసుకోవాలన్నారు. బౌద్ధస్థూపం వద్ద ఓపెన్ ఎయిర్ మ్యూజియం ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు తయారు చేయాలని, అక్కడ వాకింగ్ పార్క్ ఏరియా అభివృద్ధి చేయాలని కలెక్టర్ సూచించారు. రాతి శిల్పాల ప్రదర్శనకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాలకు అధికంగా పర్యాటకులు వచ్చేవిధంగా జాతీయ రహదారులలో, ముఖ్యమైన కూడలిల వద్ద సమాచార బోర్డులు, పర్యాటక ప్రాంతాలకు దారి చూపించే సైనేజ్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. పాలేరు లేక్ పార్కు వద్ద ఉన్న పాత నిర్మాణాలకు కావాల్సిన మరమ్మతులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సందర్శన ప్రాంతాలుగా తీర్చి దిద్దాలని సూచించారు. ఖమ్మం ఖిల్లా వద్ద సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేందుకు కార్యాచరణ తయారు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పాత్రికేయులు, ఉద్యోగులు, జిల్లాలోని ఇతర ప్రముఖులు పలుమార్లు ఖమ్మం ఖిల్లాను సందర్శించేలా కార్యక్రమాలు రూపొందించాలని, పిక్నిక్ స్పాట్ క్రింద ఖమ్మం ఖిల్లాను అభివృద్ధి చేసేందుకు నాలుగు నుండి ఐదు వ్యూ పాయింట్‌లను అభివృద్ధి చేయాలని కలెక్టర్ తెలిపారు. రోప్‌వే నిర్మాణానికి సమస్యల పరిష్కారం త్వరితగతిన చేయాలన్నారు.ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, ఆర్కిటెక్ట్ వి. సత్య శ్రీనివాస్, సీనియర్ ఇంజనీర్ వెంకటేష్, టూరిజం శాఖ డీఈలు ఎన్. రామకృష్ణ, ఎంవీ. శ్రీధర్, పురవాస్తు శాఖ ఏడీలు బి. మల్లు నాయక్, ఎన్. నర్సింగ్ పాల్గొన్నారు.

మహిళా ప్రాంగణం విద్యార్థినులకు అభినందన

ఎంపీహెచ్‌డబ్ల్యూ ఫలితాల్లో రాష్ట్ర, జిల్లా స్థాయిలలో అద్భుత ప్రదర్శన కనబర్చిన మహిళా ప్రాంగణ విద్యార్థినులకు, సిబ్బందికి కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అభినందించారు. మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్ పరీక్షా ఫలితాల విడుదల నేపథ్యంలో విద్యార్థినులు మంగళవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ను కలిసారు. రాష్ట్రస్థాయిలో జరిగిన మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్ పరీక్షలలో ఫస్ట్ ఇయర్ మొదటి పదిర్యాంకులలో 1,6,8,10 స్టేట్ ర్యాంకులు, రెండో సంవత్సరం సంబంధించి రాష్ట్ర స్థాయిలో స్టేట్ 2 నుంచి 12 ర్యాంకులను సాధించటంతో అభినందించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో మహిళా ప్రాంగణం మేనేజర్ వేల్పుల విజేత, నాగసరస్వతి, స్పందన, హిమబిందు, మల్లిక, విజయ్ కుమార్, సుకన్య, మౌనిక, లాలయ్య, దుర్గారావు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీకి మాదిగ జాతి రుణపడి ఉంది

టీపీసీసీ మాజీ కార్యదర్శి చంద్రశేఖర్

ఖమ్మంసంక్షేమవిభాగం, ఫిబ్రవరి4 (ఆంధ్రజ్యోతి): మాదిగ జాతి దశాబ్దాల కలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నెరవేర్చాని, మాదిగ జాతి కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉందని టీపీసీసీ మాజీ కార్యదర్శి సోమచంద్రశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఖమ్మంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ చెవేళ్ల డిక్లరేషన్‌ను అమలు చేసిందన్నారు. కోర్టు తీర్పు వచ్చిన వెంటనే క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేసి వర్గీకరణ నిర్ణయాలు వెనువెంటనే తీసుకున్నారని హర్షం ప్రకటించారు.

కాంగ్రెస్ హామీలు నెరవేర్చాలి: పొన్నం

ఖమ్మంరూరల్,ఫిబ్రవరి4(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను నెరవేర్చాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నం వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని వరంగల్ క్రాస్‌రోడ్డులోని పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 10న హైదరాబాద్‌లో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎర్ర శ్రీనివాస్, కర్లపూడి వెంకటేశ్వర్లు, పి.సంగయ్య, సుదర్శన్‌రెడ్డి, సుమతి, నందిగామ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

అడుగు బయట పెట్టరేం..?

- కేఎంసీలో కొందరు ఉద్యోగుల టైంపాస్‌గా విధులు
- ట్యాక్స్ కలెక్షన్ స్పెషల్ డ్రైవ్‌లోనూ కార్యాలయం వీడని వైనం

ఖమ్మంసంక్షేమవిభాగం, ఫిబ్రవరి4 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఏళ్లతరబడి కాలక్షేపం చేస్తూ ఉద్యోగాలకు అలవాటుపడిన కొంతమంది.. అత్యవసర సమయంలో క్షేత్రస్థాయిలోకి వెళ్లటం లేదు. కేఎంసీ కమిషనర్ ఆదేశాలు జారీ చేసినా చివరికి కాలు బయట పెట్టటం లేదని బహిరంగ విమర్శలు వెలువడుతున్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఖమ్మం నగర పాలక సంస్థకు రూ.36కోట్లు ఆదాయ వసూళ్ల లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటివరకు కేవలం రూ.18కోట్లు వరకు వచ్చాయి. దీంతో శుక్ర, శని, సోమవారాలు ఖమ్మం కమర్షియల్ ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్‌కు కమిషనర్ అభిషేక్ అగస్త్య కార్యాచరణ చేశారు. ఈ నేపథ్యంలో స్పెషల్‌డ్రైవ్‌కు పిలుపునిచ్చారు.రూ.60 లక్షలు వసూళ్ల లక్ష్యం పెట్టుకున్నారు. ఇందు కోసం రెవెన్యూ సిబ్బంది, వార్డు ఆఫీసర్లుతో పాటుగా కార్యాలయంలోని అటెండర్లతో సహా ఆదాయ వసూళ్ల విధులు కేటాయించారు. ఇదిలా ఉంటే రెవెన్యూ విభాగానికి చెందిన ట్యాక్స్ కలెక్షన్ బాధ్యత కలిగిన ఉద్యోగులు మాత్రం కేఎంసీ కార్యాలయాన్ని వదిలి బయటకు వెళ్లలేదు. ఏకంగా కార్యాలయంలోనే కూర్చొన్నారు. తాపీగా వారికి కేటాయించిన ఆదాయ వసూళ్ల మిషన్లు ముందు పెట్టుకొని తమ సెల్‌ఫోన్లతో సోషల్ మీడియాతో టైంపాస్ చేస్తున్నారు.

23న 'జనరల్ బోగీలు' నాటిక ప్రదర్శన

ఖమ్మంసాంస్కృతికం,ఫిబ్రవరి4 (ఆంధ్రజ్యోతి): నెలనెల వెన్నెల సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా భక్తరామదాసు కళాక్షేత్రంలో ఈనెల 23న సాయంత్రం 6గంటలకు జనరల్ బోగీలు నాటిక ప్రదర్శించనున్నట్లు సంస్థ బాధ్యులు ఎఎస్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పీటీ మాధవ్ రచించిన ఈ నాటికకు గోపరాజు విజయ్ దర్శకత్వం వహిస్తారని తెలిపారు.

మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం

ఖమ్మంబైపాస్‌రోడ్,ఫిబ్రవరి4(ఆంధ్రజ్యోతి): ప్రధాని మోదీ ఫ్లెక్సీకి బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం క్షీరాభిషేకం నిర్వహించారు. పార్టీటూటౌన్ అధ్యక్షుడు వెంకటనారాయణ యాదవ్ మోదీ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ మధ్యతరగతి కుటుబాలకు సంతోషం నింపే విధంగా ఉందన్నారు. ముఖ్యంగా రూ.12లక్షలలోపు పన్ను మినహాయించడం చాలాసంతోషకరమన్నారు. ఈకార్యక్రమంలో సుబ్రహ్మణ్యం, విద్యాసాగర్, ఉపేందర్, సుబ్బారావు, భద్రం వంశీ, రవీందర్, కృష్ణాచారి, మధు పాల్గొన్నారు.



మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న వెంకటనారాయణ

క్యాన్సర్‌పై అవగాహన అవసరం

- జిల్లా లీగల్‌సెల్ సీనియర్ సివిల్ న్యాయాధికారి శేఖర్

ఖమ్మంకలెక్టరేట్,ఫిబ్రవరి4(ఆంధ్రజ్యోతి): క్యాన్సర్‌పై ప్రతీఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా లీగల్‌సెల్ సీనియర్ సివిల్ న్యాయాధికారి కెవీ.శేఖర్ కోరారు. ప్రపంచ క్యాన్సర్ అవగాహనా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఖమ్మం ఐఎంఏ ఆధ్వర్యంలో ఎఫ్‌ఓజీఎస్ఐ సహకారంతో మహిళలకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించారు. క్యాన్సర్ కారకాలైన అంబర్, గుట్కా, సిగరెట్, మద్యం ప్లాస్టిక్ వస్తువుల్లో తిండి పదార్థాలు వాడరాదని పిలుపినిచ్చారు. ఖమ్మంలోని అన్ని గైనాకాలజీ డాక్టర్స్ హాస్పిటల్‌లో ఉచితంగా ముఖద్వార, గర్భకోశ, గర్భశాయ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ పరీక్షలు నిర్వహించారు. 80హాస్పిటల్స్‌లో 400 మంది వరకు ఉపయోగించుకున్నట్లు ఐఎంఏ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ కంభంపాటి నారాయణరావు, డాక్టర్ జగదీష్‌బాబు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, డాక్టర్ అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు

సకాలంలో గుర్తిస్తే నివారించవచ్చు...

నేలకొండపల్లి: క్యాన్సర్‌వ్యాధిని సకాలంలో గుర్తిస్తే నివారించటానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని నేలకొండపల్లి ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారి శ్రావణ్‌కుమార్ చెప్పారు.మంగళవారం నేలకొండపల్లి మోడల్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ పరంజ్యోతి ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు నిర్వహించారు. క్యాన్సర్‌కు సంబంధించి అన్నిరకాల పరీక్షలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో బోదులబండ వైద్యాధికారులు నిరోషా, మాధవి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నేలకొండపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రావణ్‌కుమార్

ఘనంగా యుగంధర్ జన్మదినోత్సవం





శుభాకాంక్షలు తెలుపుతున్న పాలేపు వెంకటరమణ, రక్తదాన చేస్తున్న కమిషన్‌దారు లక్ష్మయ్య, పక్కన మేయర్ నీరజ, కార్పొరేటర్ గజ్జల వెంకన్న

ఖమ్మంసంక్షేమవిభాగం, ఫిబ్రవరి4 (ఆంధ్రజ్యోతి): జిల్లాకాంగ్రెస్ నాయకుడు మంత్రి తుమ్మల తనయుడు యుగంధర్ జన్మదినోత్సవాన్ని కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఖమ్మంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో మేయర్ పునుకొల్లు నీరజ కేక్ కట్ చేశారు. రక్తదాన, దంత, కంటి వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తుమ్మల యుగంధర్ హాజరయ్యారు. 44వడివిజన్‌లో కార్పొరేటర్ పాలేపు విజయవెంకటరమణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, మదర్‌థెరిస్సా అనాథాశ్రయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.మార్కెట్ కమిషన్ దారు నల్లమోతు లక్ష్మయ్య రక్తదానం చేశారు. కార్పొరేటర్లు రాపర్తి శరత్‌కుమార్, గజ్జల వెంకన్నలక్ష్మీ, కొప్పెర సరితా ఉపేందర్, ఏలూరి శ్రీనివాసరావు, కొదుమూరు ఉమేశ్, మట్టా సతీష్, దొబ్బల సురేశ్‌బాబు, దమ్మపాటి సుధాకర్ రావు,వల్లూరిపల్లి శ్రీకాంత్, మున్నా, గోగినేని కిషోర్ శుభాకాంక్షలు తెలిపారు.

కామేపల్లి: మాజీఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య ఆధ్వర్యంలో వేడుకలు జరిపారు. మంగళవారం తాళ్లగూడెంలో మార్తో హోం అనాథ ఆశ్రమంలో భారీకేకును కట్ చేసి అనాథలకు పంపిణీ చేశారు.

వరినారుతో యుగంధర్ పేరురాసిన అభిమాని

ఖమ్మంరూరల్: బారుగూడెం రెవిన్యూలోని శ్రీసిటికి చెందిన యువరైతు కాకాని యశ్వంత్ తన వరిపొలంలో మంగళవారం రోజున హ్యాపి బర్త్‌డే యుగేందర్ అన్న అని తెలుగులో వరిమొక్కలతో పేరును రాశాడు. రాత్రి 12గంటలకు శ్రీసిటీలో తుమ్మల యుగంధర్ ఫోటోతో మాస్కలను ధరించి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.



బారుగూడెంలోని వరి పొలంలో..



అంగన్‌వాడీ కేంద్రానికి కుర్చీలు వితరణగా ఇచ్చిన సముద్రాల, పత్తికొండ

కాంగ్రెస్ నాయకుడు గోళ్లకు సతీవియోగం

నేలకొండపల్లి,ఫిబ్రవరి4(ఆంధ్రజ్యోతి): మండల కాంగ్రెస్ నాయకుడు, భైరవునిపల్లి గ్రామశాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు గోళ్ల శ్రీనివాసరావు సతీమణి స్వర్ణలత(48)మంగళవారం తెల్లవారుఝామున గుండెపోటుతో మృతి చెందారు. మృతురాలికి భర్త, ఇద్దరు కుమార్తెలున్నారు. స్వర్ణలత మృతి సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ శ్రేణులతో పాటుగా వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. జిల్లా కాంగ్రెస్ నాయకుడు తుంబూరు దయాకర్‌రెడ్డి, జిల్లా నాయకుడు నెల్లూరి భద్రయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కాంగ్రెస్ నాయకులు యడవల్లి సైదులు, బచ్చలకూరి నాగరాజు, యడవల్లి నాగరాజు, రేగూరి హనుమంతరావు, దోసపాటి చంద్రశేఖర్, మేళ్ళచెర్వు హనుమంతరావు, మాటూరి సుబ్రమణ్యం,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, డీసీఎమ్మెస్ డైరెక్టర్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, సీపీఐ మండల సహాయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో ఉన్నారు.



ఇన్ఫోసిస్‌కు ఎస్‌బీఐటీ విద్యార్థుల ఎంపిక



ఖమ్మంఖానాపురంహవేలి,ఫిబ్రవరి4 (ఆంధ్రజ్యోతి):నగరంలోని ఎస్‌బీఐటీ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఐదుగురు ఇన్ఫోసిస్‌కు ఎంపికైనట్లు విద్యా సంస్థల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. హైదరాబాద్‌లోని రాష్ట్రస్థాయి క్యాంపస్ డ్రైవ్‌లో మొత్తం 9మంది విద్యార్థులు ఎంపిక కాగా హెచ్‌ఆర్‌రౌండ్‌లో ఐదుగురు ఎంపికైనట్లు తెలిపారు. రూ.9లక్షల వార్షిక వేతం అందుతుందని కళాశాల కరస్పాండెంట్ తెలిపారు. మంగళవారం కళాశాలలో ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

ద్విచక్రవాహనం ఢీ.. చిన్నారికి గాయాలు

ఖమ్మంక్రైం,ఫిబ్రవరి4(ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనం ఢీకొని ఓ చిన్నారికి గాయాలయ్యాయి. ఈ సంఘటన మంగళవారం సాయంత్రం ఖమ్మం నగర పరిధిలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... నగర శివారులోని కొత్తగూడేనికి చెందిన మహేష్, పార్వతి ఆరేళ్ల కుమార్తె సంజన ఓపాఠశాలలో ఒకటో తరగతి చదువుతుంది. స్కూలు అయిపోయిన తర్వాత ద్విచక్రవాహనదారుని వాహనంపై ఇంటికి వస్తోంది. ఇంటిసమీపంలో దిగింది. అక్కడ రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన మరో ద్విచక్రవాహం ఢీకొనటంతో చిన్నారికి తీవ్రగాయాలయ్యాయి.

బీవీకే కుట్టుశిక్షణ కేంద్రం ప్రారంభం

ఖమ్మంసాంస్కృతికం,ఫిబ్రవరి4(ఆంధ్రజ్యోతి):సీపీఎం జిల్లా కార్యాలయం సుందరయ్య భవన్‌లోని బోడేపూడి విజ్ఞాన కేంద్రం (బీవీకే) ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ కేంద్రం మంగళవారం ప్రారంభమైంది. బీవీకే ట్రస్ట్ మేనేజర్ వై.శ్రీనివాసరావు, సీఐటీయూ నాయకులు యర్రా శ్రీకాంత్, సీపీఎం డివిజన్ కార్యదర్శి విక్రమ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. బీవీకే ఆధ్వర్యంలో 15సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలను అందిస్తున్నట్లు చెప్పారు. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కేంద్రం మూడు నెలల పాటు కొనసాగుతుందన్నారు. అనంతరం కుట్టు మిషన్లను ఉచితంగా అందజేస్తామన్నారు. కార్యక్రమలో ఎంఏ జబ్బార్, ఎన్. నవీన్ రెడ్డి, అఫ్జల్, వాసిరెడ్డి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శ్రీకాంత్

టాలెంట్ టెస్టు పేపర్ల ఆవిష్కరణ

ఖమ్మంచర్చికాంపౌండ్,ఫిబ్రవరి4(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు పోటీ పరీక్షల్లో తమ ప్రతిభను చాటాలని వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ప్రతిభ పరీక్షలు ఉపయోగపడతాయని ప్రభుత్వ వైద్యకళాల ప్రిన్సిపాల్ ఎస్.రాజేశ్వరరావు, ఏఐఎస్‌ఎఫ్ మాజీ జాతీయ నాయకుడు బాగం హేమంతరావు పేర్కొన్నారు. నగరంలోని ఎన్ఎస్‌పీ క్యాంపులోని ప్రభుత్వ పాఠశాలలో పదోతరగతి టాలెంట్ టెస్టు పేపర్ ఆవిష్కరణ వారు ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ మాజీ జాతీయ ఉపాధ్యక్షుడు శివరామకృష్ణ, ఎన్ఎస్‌పీ ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం రాజేంద్రప్రసాద్, వైవీ, ఏఐఎస్‌ఎఫ్ జిల్ల కార్యదర్శి ఇటికాల రామకృష్ణ, నాగులుమీరా, శివనాయక్ తదితరులు పాల్గొన్నారు.



టాలెంట్ టెస్టు పేపర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఆ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

ఖమ్మంసాంస్కృతికం, ఫిబ్రవరి4(ఆంధ్రజ్యోతి): ఎఫ్‌సీఐలో తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సీఐటీయూ రాష్ట్రనాయకుడు యర్రా శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఎఫ్‌సీఐలో ఇటీవల తొలగిచిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎఫ్‌సీఐ గేటు వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. ఎఫ్‌సీఐలోకి లారీలను వెళ్లనీయకుండా అడ్డుకున్నారు. కార్మికులను తొలగించటం వల్ల వారి కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఏర్పడిందన్నారు. ఆందోళనలో సీపీఎం నాయకులు యర్రామల్లిఖార్జున్, ఎంఏ జబ్బార్, షేక్ మీరాసాహెబ్, నవీన్ రెడ్డి, దొంగల తిరుపతిరావు, భుక్యా శ్రీనివాసరావు, కార్పొరేటర్ యల్లంపల్లి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.



ధర్నాలో మాట్లాడుతున్న యర్రా శ్రీకాంత్

కుసుమ హరినాథ బాబా కల్యాణం

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి4(ఆంధ్రజ్యోతి): తిరుమలాయపాలెంలో కొలువుదీరిన శ్రీకుసుమ హరినాథబాబా కల్యాణ వేడుకలు మంగళవారం నిర్వహించారు. ఈవేడుకలను మండలం నుంచే కాక ఖమ్మం, వరంగల్, మహబాద్‌జిల్లాలనుంచి కూడా భక్తులు భారీగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. కల్యాణం అనంతరం స్వామివారిని గ్రామంలో పురవీధుల్లో ఊరేగింపు చేశారు. భక్తులు ఎలాంటి ఇబ్బదులు పడకుండా ఏర్పాటుచేవారు. అన్నదానం నిర్వహించారు. ఈకార్యక్రమలో కొండబాల కరుణాకర్, లహరి, మద్దినేని మధు, మద్దినేని శ్రీనివాసరావు, తాటికొండ కిరణ్, కొప్పుల వెంకటరావు, కొప్పుల శ్రీను, కె.స్వామి, సత్యనారాయణ, పాల్గొన్నారు.



స్వామివారి కల్యాణ వేడుకలు



మిగిలిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని నిరసన



ధాన్యం రాశుల వద్ద నిరసన తెలుపుతున్న రైతు సంఘం నాయకులు, రైతులు

వైరా, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని విప్పలమడక, సిరిపురం గ్రామాల్లో మిగిలి ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఈ రెండు గ్రామాల్లోని రైతులు నిరసన వ్యక్తం చేశారు. స్వయంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు ధాన్యం కొనుగోలు చేస్తామని హామీతోపాటు ఆదేశాలు ఇచ్చినా అతీగతీ లేదని రైతులు ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతుసంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని జనవరి 31వరకు కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించినా చివరి తేదీ గడువు కంటే నాలుగురోజులు ముందుగానే కొనుగోళ్లు నిలిపివేశారని ఆరోపించారు. మిగిలిన ధాన్యం కొనుగోలు సమస్యపై మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ దృష్టికి రైతులు తీసుకువెళ్లారని గుర్తుచేశారు. రైతుల వద్ద మిగిలిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని మంత్రి పొంగులేటి ఆదేశించినా ఇంతవరకు చర్యలు లేవని విమర్శించారు. అందువలన వారంరోజులు అనుమతి ఇచ్చి రైతుల వద్ద మిగిలి ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని లేనట్లయితే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విప్పలమడక మాజీ సర్పంచ్‌లు పారుపల్లి కృష్ణారావు, తుమ్మల జాన్‌పాపయ్య, గరికపాడు సొసైటీ డైరెక్టర్ దేవభక్తిని అర్జున్‌రావు, రైతుసంఘం మండల అధ్యక్షుడు మేడా శరాబందీ, మాజీ నీటి సంఘం అధ్యక్షుడు కొల్లా వెంకటేశ్వరరావు, రుద్రాక్షల వెంకటాచారి, మురళీ, దేవభక్తిని సాంబశివరావు, మోతుపల్లి రామారావు, కిలారి వీరభద్రం, జాన్‌మియా, పుల్లారావు పాల్గొన్నారు.

విరాళం అందజేత



దాతలను అభినందిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

సత్తుపల్లిరూరల్, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ద్వారకాపూరి కాలనీ రోడ్ నెం.7లో నూతనంగా నిర్మితమవుతున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవాలయానికి రూ.58,116విరాళంగా అందజేసినట్లు నిర్వాహకులు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా దాతలు గరిడేపల్లి నాగార్జున, వెంకటేశ్వరమ్మ, సాయి మణికంఠ, అపర్ణ, వీరయ్యలను ఆలయ కమిటీ సభ్యులు ద్రోణంరాజు మల్లిఖార్జునశర్మ, రాగాల చంద్రారెడ్డి, వందనపు సత్యనారాయణ, సోమిశెట్టి శ్రీధర్ వారిని ఘనంగా సన్మానించారు.

బీటీ రోడ్ల నిర్మాణానికి రూ.13.67కోట్లు మంజూరు

» హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు



వైరా, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): వైరా అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లోని 8బీటీ రోడ్ల రెన్యూవల్స్‌కు ఎంఆర్ఆర్ గ్రాంటు కింద రూ.13.67కోట్లు మంజూరయ్యాయని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం తెలిపింది. స్థానిక ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ సిఫార్సు మేరకు ఈ బీటీ రోడ్ల రెన్యూవల్స్‌కు నిధులు మంజూరయ్యాయని ప్రకటించింది. జూలూరుపాడ్ మండలంలోని చీపురుగూడెం నుంచి సింగభూపాలెం వయా బదావప్రోలు వరకు 6.5కిలోమీటర్ల రోడ్డు అభివృద్ధికి రూ.2.40కోట్లు, సింగరేణి మండలంలో పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి మాదారం వయా రొట్టమాకీరేవు, చీమలవారిగూడెం వరకు 5.7కిలోమీటర్ల రోడ్డు అభివృద్ధికి రూ.2.95కోట్లు, ఇదే మండలంలో కారేపల్లి నుంచి బొల్లునాగారతండా వరకు 1.47కిలోమీటర్లకు రూ.35లక్షలు, వైరా మండలంలో పాలడుగు నుంచి వల్లాపురం వరకు స్పెషల్ మరమ్మతుల కోసం 2.84కిలోమీటర్లకు రూ.1.57కోట్లు, ఇదే మండలంలోని సిరిపురం నుంచి వయా పుణ్యపురం, కుర్నవల్లి వరకు 3.30కిలోమీటర్ల రోడ్డుకు రూ.1.7కోట్లు మంజూరయ్యాయి. ఏన్కూరు మండలంలో టీఎల్‌పేట నుంచి కేసుపల్లి వరకు 3.50కిలోమీటర్ల రోడ్డుకు రూ.1.80కోట్లు, పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి పైనంపల్లి తండా వయా పెద్దిని క్రిష్టయబంజర్ వరకు 1.20కిలోమీటర్ రోడ్డుకు రూ.60లక్షలు, కొణిజర్ల మండలంలో జడ్పీ రోడ్డు నుంచి అన్నవరం వయా తుమ్మలపల్లి వరకు 4.50కిలోమీటర్ల రోడ్డుకు రూ.2.30కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఇదిలా ఉంటే ఐదు మండలాల్లోని దళితవాడల్లో 212పనుల కోసం ఎస్సీ సబ్‌ప్లాన్ నుంచి రూ.9.94కోట్లు మంజూరయ్యాయి. ఈ నిధుల మంజూరు పట్ల వైరా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డి హర్షం వ్యక్తం చేసి సిఫార్సు చేసిన ఎమ్మెల్యే రాందాస్‌నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

వైరా, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): వైరా మునిసిపాలిటీ పదోవార్డు గండగలపాడులోని మరుగుజ్జుగా ఉన్న పూర్ణకంటి ప్రవీణ్‌కు మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రూ.ఐదువేల ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందజేశారు. ప్రవీణ్ పూర్తి అంగవైకల్యంలో జన్మించడంతో ఏ పనీ చేసుకోలేని అచేతావస్థలో ఉన్నాడు. తండ్రి మృతి చెందగా, తల్లి కూలీపనులు చేసుకుంటూ ప్రవీణ్‌ను పోషిస్తుంది. స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు గుడిమెట్ల రజిత ఈ ఆర్థిక సాయం అందజేశారు. పాపగంటి రాంబాబు, పూర్ణకంటి పద్మ, ఖాజా, లోకేష్ పాల్గొన్నారు.

సరస్వతీ విగ్రహ నిర్మాణానికి భూమిపూజ

తల్లాడ, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బిల్లుపాడు గ్రామంలో జడ్పీ ఉన్నత పాఠశాలలో సరస్వతీ విగ్రహ నిర్మాణానికి మంగళవారం భూమిపూజ చే శారు. సొసైటీ మాజీ చైర్మన్ జక్కంపూడి కృష్ణమూర్తి, ప్రేమలత దంపతుల జ్ఞాపకార్థం విగ్రహాన్ని వారి కుమారులు కిషోర్, రాము నెలకొల్పనున్నారు. కార్యక్రమంలో జక్కంపూడి కిషోర్, రమేష్, సామినేని రామ అప్పారావు, బత్తుల రామదాసు పాల్గొన్నారు.

క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించాలి

» డీఎంహెచ్‌వో కళావతిబాయి



మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో కళావతిబాయి

ముదిగొండ, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కళావతిబాయి సూచించారు. మంగళవారం ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఫిబ్రవరి 10న నులిపురుగుల మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో డీఐవో చందు, వైద్యాధికారి అరుణాదేవి, సీహెచ్‌వో మధుసూదన్‌రావు, సూపర్‌వైజర్లు లత, రాణి, స్టాఫ్‌నర్సు నాగరాజకుమారి, ల్యాబ్ టెక్నీషియన్ రామారావు పాల్గొన్నారు.

కారేపల్లిలో...

కారేపల్లి, ఫిబ్రవరి4(ఆంధ్రజ్యోతి): కారేపల్లి మండలంలో క్యాన్సర్ వ్యాధిపట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని ఎన్‌సీడీ అధికారి డాక్టర్ రామారావు అన్నారు. మంగళవారం ప్రపంచ క్యాన్సర్ డే సందర్భంగా పీహెచ్‌సీ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మండల వైద్యులు సురేష్, శ్రేష్ఠ, పాల్గొన్నారు.

తల్లాడలో...

తల్లాడ, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): క్యాన్సర్‌పై ప్రజలకు అవగాహన పెంపొందించాలని వైద్యాధికారి రత్నమనోహర్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యసిబ్బంది, ఆశకార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో భాస్కర్, సూపర్‌వైజర్లు పెద్దపుల్లయ్య, భద్రమ్మ, ఝాన్సీ, రాజశ్రీ పాల్గొన్నారు.

మధిరరూరల్‌లో...

మధిర రూరల్, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): మధిర మండలం దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ప్రపంచ క్యాన్సర్ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీహెచ్‌వో వడ్లమూడి వెంకటేశ్వర్లు, డాక్టర్ పృథ్వీరాజ్ నాయక్ మాట్లాడారు. డాక్టర్ దివ్యశృతి, సిబ్బంది సుబ్బలక్ష్మి, లంకా కొండయ్య, గుర్రం శ్రీనివాస్, విజయకుమారి, పద్మజా, భారతి పాల్గొన్నారు.



కారేపల్లిలో మాట్లాడుతున్న రామారావు

అల్పాహారం పంపిణీ



అల్పాహారం అందజేస్తున్న దృశ్యం

వైరా, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): వైరాలోని జడ్పీ ఉన్నత పాఠశాల పదోతరగతి విద్యార్థినులకు మంగళవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారాన్ని అందజేశారు. మిట్టపల్లి నాగేశ్వరరావు, అరుణ దంపతుల పెళ్లిరోజును పురస్కరించుకొని అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయురాలు సీహెచ్‌వీ.మల్లేశ్వరి, ఉపాధ్యాయులు గాయత్రీ, సరళ, రమాదేవి, లయన్స్‌క్లబ్ అధ్యక్ష, కోశాధికారులు చింతలపూడి వెంకటేశ్వరరావు, మరికంటి రాంగోపాల్ పాల్గొన్నారు.

'ఛలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి'



మాట్లాడుతున్న భూక్యా వీరభద్రం

వైరా, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో ఈనెల10వ తేదీన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా వ్యకాసం అధ్యక్షుడు మేరుగు సత్యనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం వైరాలోని బోడేపూడి భవన్‌లో తూము సుధాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. తాళ్లపల్లి కృష్ణ, చింతనిప్పు చలపతిరావు, బాణాల శ్రీనివాసరావు, తోట నాగేశ్వరరావు, గుమ్మా నర్సింహారావు, రెహనాబీ, మజీద్‌బీ, యనమద్ది రామకృష్ణ పాల్గొన్నారు.

'సత్యసాయి సేవలు అభినందనీయం'

వేంసూరు, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): వేంసూరు ఆరోగ్యమాత ఆసుపత్రిలో వైద్యుడిగా పనిచేస్తున్న సత్యసాయిసేవలు అభినందనీయమని జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు కొనియాడారు. మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ సత్యసాయిని సన్మానించారు. ఈ పాఠశాలలోని పదోతరగతి విద్యార్థులకు అల్పాహారం నిమిత్తం రూ.పదివేలను సత్యసాయి వితరణగా అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

పంటల నమోదును పకడ్బందీగా నిర్వహించాలి



రైతులతో మాట్లాడుతున్న జేడీఏ పుల్లయ్య

» జేడీఏ పుల్లయ్య

చింతకాని, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రతి ఎకరాలోని పంటను క్రాప్ బుకింగ్ పోర్టల్‌లో నమోదు చేయాలని జేడీఏ ధనసారి పుల్లయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నరసింహపురం గ్రామంలో నిర్వహిస్తున్న పంటల డిజిటల్ నమోదు ప్రక్రియను ఆయన పరిశీలించారు. పంట నమోదు ఆవశ్యకతను రైతులకు వివరించాలని, ఒక్క ఎకరం కూడా వదలకుండా పంటల నమోదు ప్రక్రియ పకడ్బందీగా పూర్తిచేయాలన్నారు. కార్యక్రమంలో ఏవో సోములపల్లి మానస, ఏఈవోలు రాము, తేజ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల క్షేత్ర పర్యటన



మాట్లాడుతున్న అటవీశాఖ అధికారులు


కల్లూరు, ఫిబ్రవరి4 (ఆంధ్రజ్యోతి): కల్లూరులో ని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు మంగళవారం పులిగుండాల ప్రాజెక్టును సందర్శించారు. అటవీ ప్రాంతంలో జంతువులు, మొక్కల ప్రాముఖ్యత గురించి అటవీశాఖ జిల్లా అధికారులు సువర్ణ, బీమానాయక్, సిద్ధార్థ విక్రమ్‌సింగ్, మంజుల, ఉమాలు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో నివేదిత, ఎఫ్ఆర్వో రాంసింగ్ తదితరులు పాల్గొన్నారు.

తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు



యుగంధర్‌కు కేక్ తినిపిస్తున్న చలసాని

కల్లూరు/సత్తుపల్లి రూరల్/తల్లాడ, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): యువ కాంగ్రెస్ నాయకుడు తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలను సత్తుపల్లి, కల్లూరులో ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో యుగంధర్ పాల్గొన్నారు. కేక్ కట్‌చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, పసుమర్తి చందర్‌రావు, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజదేవి తదితరులు పాల్గొన్నారు.



కల్లూరులో అన్నదానం చేస్తున్న నాయకులు

ఫొటో, వీడియోగ్రాఫర్ల ఆత్మీయ సమావేశం



అధ్యక్ష, కార్యదర్శులను సన్మానిస్తున్న నాయకులు

సత్తుపల్లిరూరల్, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): కులమత బేధాలు లేకుండా అందరికీతో కలిసి ముందుకు వెళ్తామని ఫొటో, వీడియోగ్రాఫర్ల సంఘ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మారగాని వెంకట్, కనకారావులు అన్నారు. మంగళవారం స్థానిక లక్ష్మీప్రసన్న ఫంక్షన్‌హాల్‌లో ఫొటో, వీడియోగ్రాఫర్ల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు. అందరికీ అందుబాటులో ఉంటూ ఫొటోగ్రాఫర్ల సంక్షేమంతో పాటు ఇళ్లు, ఇళ్లస్థలాలు, సబ్సిడీపై రుణాలు ఇప్పించడంతో పాటు ఆర్థికంగా వెనుకబడిన వారికి సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నీరుడు తిరుపతిరావు, కే.హరేంద్రనాద్, నాగరాజు, కే.రఘు, వీ.తిరుమలరావు, రాంబాబు, సతీష్, సోనీ పాషా, సుమాంజలి రాము, కృష్ణ గాంధీ, మూర్తి, బాబీ, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

వరివిత్తే పద్ధతిపై అవగాహన

కొణిజర్ల, ఫిబ్రవరి4(ఆంధ్రజ్యోతి): రైతులకు నేరుగా వరి విత్తే పద్ధతిపై అవగాహన కార్యక్రమాన్ని మండల పరిధిలోని తనికెళ్ల రైతువేదిక నందు మంగళవారం రైతులకు ఏర్పాటు చేశారు. వైరా కృషి విజ్ఞానకేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.కే.రవికుమార్, ఉద్యాన శాస్త్రవేత్త డా.వి.చైతన్య, మండల వ్యవసాయాధికారి బాలాజీ రైతులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో వరి ముఖ్యమైన ఆహారపంట అని అన్నారు. రుతుపవనాలు ఆలస్యంగా రావడం చేత వర్షాలు సకాలంలో కురవకపోవడంతో నీటి లభ్యతలేక వరినాట్లు ఆలస్యం అయ్యాయన్నారు. రైతులు పెట్టుబడులు, కూలీల ఖర్చు తగ్గించుకునేందుకు నేరుగా విత్తనాలను వేసుకోవడం మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రవికుమార్

అగ్నిప్రమాదం

కారేపల్లి, ఫిబ్రవరి4(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉసిరికాయలపల్లి సమీపంలోని సోలార్ ప్లాంట్ సమీపంలో మంగళవారం గుర్తు తెలియని వ్యక్తులు మొక్కలకు నిప్పు పెట్టారు. దీంతో సింగరేణి సంస్థ ఏర్పాటు చేసిన మొక్కలు పూర్తిగా కాలిపోవడంతో పాటు, సోలార్ ప్లాంట్‌కు అతి సమీపం లో మంటలు ఎగసిపడుతుండడంతో అధికారులు అప్రమత్తం అయ్యారు. ఫైరింజన్ సిబ్బంది మంటలను ఆర్పేప్రయత్నం చేస్తున్నారు.

టీఎన్‌జీవోస్ నేతలకు సన్మానం

వైరా, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): వైరాలోని వైద్య విధానపరిషత్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది నూతనంగా ఎన్నికైన టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాస్, కొణిధన శ్రీనివాస్‌లను మంగళవారం సన్మానించారు. వైద్య విధానపరిషత్ డీసీహెచ్‌వో డాక్టర్ కె.రాజశేఖర్ గౌడ్, వైరా పీహెచ్‌సీ డాక్టర్ తాతా ఉదయలక్ష్మి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు యర్రా రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి తాళ్లూరి శ్రీకాంత్, కరుణసింగ్, డాక్టర్ శ్రీబాలు, వైరా యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు టి.ప్రవీణ్, డి.అనంతరాములు పాల్గొన్నారు.

'సంత్ సేవాలాల్ జయంతికి సెలవు ప్రకటించాలి'

కారేపల్లి, ఫిబ్రవరి4(ఆంధ్రజ్యోతి): సంత్‌సేవాలాల్ జయంతి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఈనెల 15న సెలవుదినంగా ప్రకటించాలని కోరుతూ మంగళవారం గిరిజన గోర్ బంజర లంబడీ సామాజిక వర్గానికి చెందిన పలువురు డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మి, ఎంపీడీవో సురేందర్‌లకు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో 12శాతం ఉన్న లంబాడ గిరిజనుల ఆరాధ్య దైవం అయిన సంత్‌సేవాలాల్ జయంతికి ప్రభుత్వం సెలువు దినంగా ప్రకటించాలని వారు అధికారులను కోరారు. కార్యక్రమంలో భూక్యా రాంకోటి, బానోత్ రాములు, బానోత్ శంకర్, అంగోత్ రవి, అజ్మీరా బన్సీలాల్, అజ్మీర వీరునాయక్, రవి, మత్యనాయక్ పాల్గొన్నారు.

పామాయిల్ తోటల పరిశీలన

వైరా, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గన్నవరం గ్రామంలో సాగుచేసిన పామాయిల్ తోటలను కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు మంగళవారం సందర్శించారు. పామాయిల్ చెట్లను ముప్వా కుళ్లు తెగులు ఆశించి ఉన్నట్లు శాస్త్రవేత్తలు, అధికారులు గుర్తించి వాటి నివారణకు చేపట్టాల్సిన సస్యరక్షణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె.రవికుమార్, ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ వా సిరెడ్డి చైతన్య, ఏవో మయాన్ మంజూఖాన్, ఏఈవో సైదులు, రైతులు పాల్గొన్నారు.

లారీ బోల్తా

» డ్రైవర్, క్లీనర్‌కు గాయాలు

కొణిజర్ల, ఫిబ్రవరి4(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన కొణిజర్ల మండల పరిషత్ కార్యాలయం వద్ద లారీ బోల్తా కొట్టిన సంఘటన మంగళవారం తెల్లవారుజామున జరిగింది. మహారాష్ట్రలోని బ్రహ్మాపూర్ నుంచి బీమవరం చేపలలోడుతో వెళ్తున్న లారీ కొణిజర్ల వద్దకు రాగానే అదుపుతప్పి బోల్తా పడింది. లారీ తలక్రిందులు అయ్యింది. డ్రైవర్ వెంకటేష్, క్లీనర్ చంద్రం స్వల్పగాయాలతో బయటపడ్డారు. క్షతగాత్రులను 108 ద్వారా ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం

వైరా, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో అన్నివర్గాల ప్రజలకు సమన్యాయం జరిగేలా రూ.12లక్షలలోపు ట్యాక్స్ బెనిఫిట్ కల్పించిన ప్రధాని మోదీ చిత్రపటానికి బీజేపీ పట్టణ అధ్యక్షుడు మనుబోలు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో వైరాలో మంగళవారం క్షీరాభిషేకం చేశారు. మండల, పట్టణ అధ్యక్షులు మనుబోలు వెంకటకృష్ణ, గోపాలకృష్ణ, ఓర్సు శ్రీనివాసరావు, చింతనిప్పు రామారావు, మాదినేని సత్యనారాయణ, పల్లెపోగు వెంకటేష్, వాంకుడోతు శ్రీను, ముత్తయ్య, రమేష్, దిలీప్, అయ్యప్ప పాల్గొన్నారు.

ఏన్కూరులో...

ఏన్కూరు, ఫిబ్రవరి4(ఆంధ్రజ్యోతి): ఆదాయపన్ను రూ.12 లక్షల వరకు పన్ను మినహాయంపు ఇచ్చినందుకు కృతజ్ఞతగా బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం ఏన్కూరు ప్రధాన సెంటర్‌లో ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్‌సభ్యులు కొవ్వూరి నాగేశ్వరరావు మాట్లాడారు. ఈకార్యక్రమంలో వజినేపల్లి దరగయ్య, దేవిశెట్టి వెంకటకృష్ణారావు, మోరెబోయిన కృష్ణ, ఈసం రమేష్, పెదముక్కుల నర్సింహారావు, బానోతు కిషన్, ఏర్పుల భిక్షం, ముచ్చింతల గురవయ్య పాల్గొన్నారు.



వైరాలో ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

6న విద్యుత్ వినియోగదారుల ఫోరం

ఏన్కూరు, ఫిబ్రవరి4(ఆంధ్రజ్యోతి): ఏన్కూరు విద్యుత్ ఉపకేంద్రంలో ఈనెల 6వతేదీన గురువారం విద్యుత్ వినియోగదారుల సమస్యలపై లోకల్ కోర్టును నిర్వహించనున్నట్టు ఏఈ ఉమాకాంత్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏన్కూరు, తల్లాడ మండలాల వినియోగదారులు సద్వినియోగించుకోవాలని కోరారు. మధ్యాహ్నం 1గంట వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈసదస్సులో టీజీఎస్పీడీసీఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్‌పర్సన్ ఎన్వీ వేణుగోపాలచారి పాల్గొని సమస్యలు పరిష్కరిస్తారన్నారు.

ధ్యానంతో మానసిక ఒత్తిడి జయించవచ్చు

ఎర్రుపాలెం, ఫిబ్రవరి4(ఆంధ్రజ్యోతి): ధ్యానంతో మానసిక రుగ్మతలను తొలిగిపోయి మానసిక ఒత్తిడి నుంచి బయట పడొచ్చని ఎస్‌జేకేఎం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నాగిరెడ్డి సౌజన్య రమేష్ అన్నారు. కళాశాలలో యోగాతో కూడిన ధ్యానం అనే అంశంపై విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ధ్యానం యోగా సాధన చేయడం వలన జ్ఞానంతోపాటు మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. పరీక్షలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈకార్యక్రమంలో కళాశాల అడ్వయిజర్ దండెం అలివేలు, నాగిరెడ్డి రమేష్, తెలుగు అధ్యాపకులు జి. సత్యనారాయణశ్రీనివాసరావు, గోపినాయక్,ఆకుల రవికుమార్ పాల్గొన్నారు.

వైభవంగా సీతారామచంద్రస్వామి ప్రతిష్ఠ మహోత్సవాలు





ఉత్సవ విగ్రహాలను ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

సత్తుపల్లిరూరల్, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని అయ్యగారిపేటలోని నూతనంగా నిర్మితమమైన శ్రీ సీతారామచంద్రస్వామి వారి త్రైయాహ్నిక ఏక కుండాత్మక ఆలయ ప్రతిష్ఠ మహోత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా మూలవిరాట్‌లను ఆలయం నుంచి గ్రామ పురవీధులలో ఊరేగించగా భక్తులు ఎదురువచ్చి బిందెలతో నీళ్లుపోసి పూజలు చేశారు. మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ కోలాట నృత్యాలతో వీధులన్నీ జైశ్రీరామ్, జైశ్రీరామ్ అంటూ మారుమ్రోగాయి. సామూహిక శ్రీ విష్ణు సహస్రనామం, స్తోత్రపారాయణం, విష్వక్సేన ఆరాధన, వాసుదేవ పుణ్యాహవచనం, రక్షాబంధనం, ఋత్విక్‌వరణం, మృత్సంగ్రహణం, అంకురార్పణ, తీర్థప్రసాద గోష్టి నిర్వహించాయి. ఈనెల 7న ప్రతిష్ఠ మహోత్సవం జరుగనుందని తెలిపారు.

ఘనంగా రథసప్తమి వేడుకలు

సత్తుపల్లిరూరల్/మధిరటౌన్/ముదిగొండ, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రేజర్లలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో మంగళవారం రథసప్తమి వేడుకలు ఆధ్యాత్మికవేత్త రామకృష్ణమాచార్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మధిరటౌన్‌లో వేంకటేశ్వర స్వామి దేవాలయంలో, ముదిగొండ మండలం ముత్తారం సీతారామచంద్రస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు.

ఎర్రుపాలెంలో...

ఎర్రుపాలెం, ఫిబ్రవరి4(ఆంధ్రజ్యోతి): తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో రథసప్తమి వేడుకలు మంగళవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈవో కొత్తూరు జగన్మోహన్‌రావు, వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, అర్చకులు ఉప్పల రాజీవ్‌శర్మ, మురళీమోహనశర్మ, సూపరింటెండెంట్ కే. విజయకుమారి, ప్రధాన అర్చకుడు ఉప్పల శ్రీనివాసశర్మ పాల్గొన్నారు.



రేజర్లలో పాయసం చేస్తున్న రామకృష్ణమాచార్య



మధిరటౌన్‌లో...



ఎర్రుపాలెంలో...



ముదిగొండలో...